# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

వెల: రూ.5

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 04 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 206 | పేజీలు: 12

RNI No : TELTEL/2008/24799


## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీసే..

### ఏక్‌నాథ్ సిండేకు డిప్యూటీ సీఎం పదవి 5న ప్రమాణస్వీకారం

ముంబై, నవంబర్ 3 (ప్రజాజ్యోతి): మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీసే ఖాయంగా తెలిసింది. ప్రస్తుతం ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే ..

మిగతా 2లో..

## కొత్తగా మూడు చట్టాలను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

చండీఘడ్,డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి): నూతనంగా తీసుకువచ్చిన మూడు నేర చట్టాలను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. మంగళవారం చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియమ్ చట్టాలను జూలై ఒకటో తేదీ నుంచి అమలు చేస్తున్న విషయం తెలిసిందే. బ్రిటీష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్,

మిగతా 2లో..


STABILITY TRUST GROWTH

# వంచకుల/పార్సిల్ స్కామ్స్ నుంచి జాగ్రత్తపడండి!



చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని లేదా **వెంటనే డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయమని** లేదా మీ బ్యాంక్ ఖాతాలను గానీ డెబిట్/క్రెడిట్ కార్డ్‌లను గానీ **ఫ్రీజ్** లేదా **బ్లాక్** చేస్తామని **బెదిరిస్తూ,** ఆర్‌బీఐ/బ్యాంక్స్/ ప్రభుత్వ ఏజెన్సీలు/కూరియర్ కంపెనీల అధికారుల లాగ నటించే **సైబర్‌నేరస్తుల** నుంచి వచ్చే ఆడియో/విడియో కాల్స్ గురించి జాగ్రత్తపడండి.

## చేయకూడనివి

- **భయపడకండి** - మోసగాళ్ళ వలలో చిక్కుగోగలరు
- ఎటువంటి వ్యక్తిగత/ఆర్థిక వివరాలూ **ఎవరికీ ఇవ్వకండి**
- చెల్లింపులు చేయడానికి తెలియని లింక్స్‌పై **క్లిక్ చేయకండి**

## చేయవలసినవి

- కాల్ చేసే వారి/నిధి అభ్యర్థన యాథార్థ్యాన్ని **ఎప్పుడూ ధృవపరుచుకోండి**
- cybercrime.gov.inకి **వెంటనే రిపోర్ట్ చేయండి** లేదా **1930**కి సహాయం కొరకు కాల్ చేయండి




మరిన్ని వివరాల కొరకు **https://rbikehtahai.rbi.org.in/fraud** సందర్శించండి
ఈ సందేశంపై అభిప్రాయం కోసం, **rbikehtahai@rbi.org.in**కి వ్రాయండి

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

# సంపాదకీయం

## ఇతిహాసపు చీకటి కోణాన్ని చెరిపేపేద్దాం

బాల్య వివాహాలు పాతకాలం నాటి మాట. కానీ ఆ అనాచారం నేటికీ కొనసాగుతోంది. స్త్రీ శక్తి ఏమిటో ప్రపంచానికి తెలిసిన ఈ రోజుల్లోనూ బాల్య వివాహాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరికి 18 ఏళ్ల లోపే వివాహం జరుగుతున్నట్లు 'ది లాన్సెట్ జర్నల్' వెల్లడించింది. అంతేకాదు కోవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా చదువులు చతికిల బడ్డాయి. పేదరికం పెరిగిపోయింది. ఫలితంగా వచ్చే దశాబ్ద కాలంలో కోటి మంది బాలికలువివాహ చట్రంలో ఇరుక్కుపోనున్నారు. ఏటా 1.2 కోట్ల మంది బాల్యంలోనే వివాహ వ్యవస్థలోకి నెట్టబడతా రని లాన్సెట్ చెబుతోంది. బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యానికి, జీవితానికి ముప్పు. లేత శరీరా లు.. తెలియని వయసు, పరిపక్వతలేని మనసు, అమ్మపై ఆధారపడే వయస్సులో అమ్మగా మార డం ఆ చిన్నారి ఎదుగుదలకు ఆటంకం.÷ాల్య వివాహాలు నిరోధించడానికి రాజారామ్ మోహన్‌రారు, కందుకూరి వీరేశలింగం వంటివారు కృషి చేసినా ఈ మూఢాచారం నేటికీ కొనసాగటం దురదృష్ట కరం. తల్లి గర్భం నుంచే సమాజంతో నిత్యం పోరాటం చేయాల్సిన పరిస్థితి బాలికలది. సాధ్య మైనంత త్వరగా ఆడపిల్లకు పెళ్లి చేసి వదిలించుకోవాలన్న పురుషాధిక్య భావజాలం ఆడపిల్ల అందమైన కలలను, భవితను, జీవితాన్ని చిదిమేస్తోంది. చదువు, ఆటపాటలతో ఎదగాల్సిన బాలి కలు చిన్న వయసులో పెళ్లి వల్ల శారీరకంగా, మానసికంగా బలహీనులవుతారు. శారీరక, మాన సిక పరిపక్వత లేని వయసులో గర్భం ధరించడం వల్ల మాతాశిశు మరణాలు పెరుగుతు న్నాయి. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల చిన్నతనం నుంచే వారి హక్కులు ఉల్లంఘించబడుతూ, ఆర్థిక పరాధీనతను పెంచుతున్నాయి. 'బాల్య వివాహాలు బానిసత్వం యొక్క ఒక రూపం. దానిని రద్దు చేయాలి' అన్నారు నెల్సన్ మండేలా. బాల్య వివాహాలు సామాజిక దురాచారం. వీటిని అరికట్టడం వలన మాతా శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్న ఏడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. దేశంలో దాదాపు 300 జిల్లాల్లో జాతీయ సగటుతో పోలిస్తే బాల్య వివాహాల రేటు ఎక్కువగా వుందని తాజాగా ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత దేశంలో మొట్టమొదటిగా 1929లో బాల్య వివాహాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత క్రమంగా పరిస్థితి మరింత మెరుగుపడుతూ వచ్చింది. అయినా నేటికీ బాల్య వివాహాలు జరుగుతూనే వున్నాయి. 8 ఏళ్లలోపు బాలికలు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేస్తే, తల్లిదండ్రులతోపాటు వివాహం చేసిన వారికి కూడా రెండేళ్లపాటు జైలుశిక్ష విధిస్తారని చట్టం చెబుతోంది. బాలలకు చట్టంలో సమానత్వం వుందని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యం రావాలని తాజాగా కేంద్ర ప్రభుత్వం 'బాల్ వివాహ్ ముక్త భారత్' కార్యక్రమం చేపట్టింది. 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపున దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు నిరాఘాటంగా జరుగుతున్నాయి. మనిషి కథ ఆరంభమైన చోటనే అంతం కాకూడదు, అది సంతాపంగా మారకూడదు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు. బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేది, వారి జీవితాన్ని వెలుగు దివ్వెగా మార్చేది, పురుషాధిక్యతను ప్రశ్నించేది చదువు మాత్రమే. ఇది నిషిద్ధ స్వప్నం కాదు. ఈ పురుషాధిపత్య సంకెళ్లను ఛేదించి, తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే సాధికారయత్నం. ఇతిహాసపు చీకటి కోణాన్ని చెరిపేసి ఆడబిడ్డను బతకనివ్వాలి.. ఎదగనివ్వాలి..చదవనివ్వాలి? ఎగరనివ్వాలి.


## ఎన్‌కౌంటర్ పరిణామాలు, పంచనామాపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

మూడవపేజీ తరువాయి..

మల్లయ్య మృతదేహానికి పంచనామా సరిగా జరగలేదని, డెడ్‌బాడీపై కాలిన గాయాలు ఉన్నాయంటూ కే.ఐలమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. పిటిషనర్, ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులను ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పరిణామాలు, పంచనామాపై సమగ్ర నివేదిక సమర్పించాలన్న న్యాయస్థానం ఆదేశించింది. మిగతా మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే మావోయిస్టుల మృతదేహాలను భద్రపరిస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. మృతదేహాలకు నిబంధనల ప్రకారమే పోస్టుమార్టం నిర్వహించామన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టు ఆదేశాల అనుసారమే పంచనామా ప్రక్రియ పూర్తి చేశామని, 8 మంది వైద్య నిపుణులతో ఈ ప్రక్రియ పూర్తి చేశామని హైకోర్టుకు గవర్నమెంట్ ప్లీడర్ తెలిపారు. దీంతో పోస్టుమార్టం సమగ్ర నివేదికను సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేస్తున్నట్టు పేర్కొంది.కాగా ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలకు సోమవారమే పోస్టుమార్టం జరిగింది. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి ప్రొఫెసర్ సీహెచ్.లక్ష్మణ్‌రావు, ప్రొఫెసర్ ఖాజామొయినుద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సురేందర్, నవీన్, పీజీ వైద్యులు మాధురి, మౌనిక, జితేందర్, నవీన్, జూనియర్ వైద్యులు ప్రియాంక, ఫరేఖ, లావణ్య, తరుణ్, ప్రశాంత్ కలిసి శవపంచనామా నిర్వహించారు. ఏటూరునాగారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.సురేష్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పోస్టుమార్టం జరిగింది. కాగా మావోయిస్టులపై విష ప్రయోగం జరిగిందని పౌరహక్కుల సంఘం ఆరోపణ చేస్తోంది.

## హైడ్రాకు భారీగా నిధులు కేటాయింపు

మూడవపేజీ తరువాయి..



ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఆవిర్భావం తరువాత జీహెచ్ఎంసీ(ఉఊఓఅ) పరిధిలోని పలు చెరువులు, కుంటలు ఆక్రమణల నుండి విముక్తి పొందాయి. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నగరంలోని పర్యావరణాన్ని కాపాడేందుకు ఈ సంస్థ నిరంతర శ్రమ చేస్తోంది. ల్గ÷డ్రాకు మరింత శక్తివంతమైన అధికారాలు ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ద్వారా హైడ్రా అనేక విస్తృత అధికారాలను పొందుతూ, చెరువుల రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను అధునాతన సాంకేతిక పద్ధతులు, వాహనాల కొనుగోలు, కార్యాలయ నిర్వహణకు ఉపయోగించనున్నారు. ఈ నిధులు హైడ్రా పనితీరుకు మరింత బలం చేకూరుస్తాయి. ఈ చొరవతో చెరువుల సంరక్షణ, పర్యావరణ రక్షణలో హైదరాబాద్ నగరం దేశానికే ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. బడంగ్‌పేట కార్పొరేషన్‌లో హైడ్రా కొరడా ఝుళిపించింది. అల్మాస్‌గూడ 5వ డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో పార్కు స్థలాన్ని ఆక్రమించి, ఓ వ్యక్తి కంటైనర్ ఏర్పాటు చేసిన ఘటనపై హైడ్రా, పోలీసులు చర్యలు తీసుకున్నారు. కాలనీ వాసులు ఈ సమస్యను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి నివేదించారు. గతంలో ఈ ఘటనపై కమిషనర్, హైడ్రా, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వెంటనే చర్యలు తీసుకోవడం లేదని వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న లక్ష్మారెడ్డి, హైడ్రా, మున్సిపల్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం తెల్లవారుజామున హైడ్రా, మీర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టి, పార్కు స్థలంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌ను ధ్వంసం చేశారు. చిన్నారులు ఆడుకునేందుకు ఆటపరికరాలను తిరిగి ఏర్పాటు చేశారు. హైడ్రా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ, ఇతర పార్కు స్థలాల ఆక్రమణలపై కూడా ఫిర్యాదులు అందాయని, వాటిపై త్వరలోనే చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. ఈ చర్యలతో బడంగ్‌పేటలో భూకబ్జాదారులకు గట్టి హెచ్చరిక వెళ్లిందని విశ్లేషకులు అంటున్నారు.

# హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుస్తాం

మూడవపేజీ తరువాయి..

హైదరాబాద్ వైపు చూసేలా మూసీ సుందరీ కరణ పేరుతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి విషయంలో తాము వెనకడుగు వేయబోమన్నారు. హైదరాబాద్ నగరం అంటేనే దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు గల నగరంగా పేరుగాంచిందన్నారు. ఈ నగరం ఎందరో యువకులకు ఉపాధినిస్తుందని, ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఎందరో నాయకులు, ఐటీ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి నగరం అభివృద్ధికి దోహద పడ్డారన్నారు. పిజెఆర్ వల్లే గోదావరి జలాలు నగరానికి వచ్చాయని తెలిపారు. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలకు పోటీనిచ్చే సత్తా ఉన్న నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం తెలిపారు. ఎన్నో కంపెనీలు ఇక్కడ ఉన్నాయని, ప్రభుత్వానికి 65 శాతం ఆదాయం ఇక్కడి నుండే వస్తుందన్నారు. తెలంగాణ మణిహారంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం సాగిస్తున్నామని, 7 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి హోదాలో గల సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, కేంద్రంతో మాట్లాడి ఒక్క రూ.10 వేల కోట్లు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట తాము నిర్వాసితులకు అండగా నిలబడుతుంటే, అక్కడికి వెళ్లి నిద్రలు చేయడం మాని కేంద్రం నుండి నిధులు తీసుకురావాల్సిన భాధ్యత కిషన్ రెడ్డిపై ఉందన్నారు. ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకు రాలేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.



హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలని, నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా? మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎంత నిధులు తీసుకొస్తవ్ అంటూ సీఎం ప్రశ్నించారు. పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కి పరిమితమై, తాము చేసే అభివృద్ధికి అడ్డు పెట్టడం ఎలా అంటూ ఆలోచిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. ట్యాంక్ బండ్ నీరు పాలమాదిరిగా మారుస్తామని హామీలిచ్చి, పదేళ్లు అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ ఎస్ , బీజేపీలపై చర్చించేందుకు తాను సిద్ధమని, మీ పాలసీ డాక్యుమెంట్ ను తెలంగాణ సమాజానికి చూపించండంటూ సీఎం సవాల్ విసిరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి తాము కట్టుబడి, వేల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తామని, అఖిల పక్ష సమావేశం సైతం నిర్వహిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ఏమేమి సలహాలు ఇస్తారో ఇవ్వండి అంటూ సీఎం పిలుపునిచ్చారు. రాజధాని గుండా ప్రవహిస్తున్న మూసీ నదికి పునరుజ్జీవం తీసుకువచ్చి మురికి కూపంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు. దాంతో పాటు హైదరాబాదు నగరాన్ని గ్లోబల్ సిటీగా మార్చి పర్యాటకంగా, అందంగా అభివృద్ధి చేసి, మూసిని జీవ నదిగా మార్చాలని తమ ప్రభుత ముందుకుపోతందన్నారు. ఇది ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల పైగా ప్రవహిస్తున్న మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి పునరుజ్జీవం తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నది. గోదావరి నీళ్లను తీసుకువచ్చి మూసీలో కలిపి పునరుజ్జీవం తీసుకువస్తామన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి విద్య ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించలేమన్న భయంతో కుట్రపూరితంగా బిఆర్ఎస్ తన సోషల్ మీడియా ద్వారా ప్రజలను రెచ్చగొడుతుందన్నారు.

హైదరాబాద్ నగరం మీద ప్రేమ, పేదవాళ్లపై అభిమానం ఉంటే సహకరించాల్సింది పోయి కుట్రలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో హైదరాబాద్ మహానగర అభివృద్ధి కోసం పది వేల కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు. హైదరాబాదులో ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనదారులకు సజావుగా ప్రయాణించేందుకు అండర్ పాస్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు నిర్మాణం చేసి రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 400 మురికివాడల్లో నివాసం ఉంటున్న మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చడానికి మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు అందించాలని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని చెప్పారు. ఢిల్లీ లాంటి ముప్పు హైదరాబాదు నగరానికి రావొద్దన్న ముందు చూపుతో కాలుష్యం లేని నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. హైదరాబాదు నగరం రాష్ట్రానికే తలమానికం కాదని దేశం గర్వించే విధంగా అభివృద్ధి చేయబోతున్న నగరంగా మారబోతున్నదని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా మార్చాలన్న సంకల్పంతో పస రేవంత్ రెడ్డితో సహా మంత్రిమండలి సభ్యులందరం చర్చించి హైదరాబాదుకు కావలసిన అన్ని హంగులను తీసుకురావడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని వెల్లడించారు. 10 సంవత్సరాలు పరిపాలన చేసిన టిఆర్ఎస్ పాలకులు హైదరాబాద్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధికి రంగులు వేసుకుని పదేళ్లు కాలం వెళ్లదీశారని ఆరోపించారు. పదేళ్లు పాలించి పది పైసలు కూడా నగరం కోసం ఖర్చు చేయని బిఆర్ఎస్ పాలకులకు విమర్శలు చేసే అర్హత లేదన్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నగరవాసులకు ఇప్పుడు అందుతున్న గోదావరి, కృష్ణ, మంజీరా నీటి పథకాలు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు తెచ్చిన ఫలితమేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అనంతరం ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వంపై విమర్శలను గుప్పిస్తున్న ప్రతిపక్షం పై మండిపడ్డారు. మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోవడం కాదు. అక్కడే గుడిసె వేసుకుని చిరస్థాయిగా జీవించి చూపించాలని అన్నారు. ప్రజలను మభ్య పెట్టడానికి మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోయి తర్వాత నుంచి ప్యాలెస్ లో ఉండడం సరికాదన్నారు. కాగా ప్రజా పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా పలు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో రూ.5827 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో రూ.150 కోట్లతో పలు సుందరీకరణ పనులు, రూ.3,500 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపులను ఆయన ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధి, 7 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను ఆయన అందించారు. అంతే కాకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటిగ్రేషన్‌తో కూడిన కొత్త ఆన్‌లైన్ బిల్డింగ్ అప్రూవల్, లేఅవుట్ అప్రూవల్ సాఫ్ట్‌వేర్‌ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ విధానం ఫిబ్రవరి 2025 నుంచి అమల్లోకి రానుంది.

## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీసే..

మూడవపేజీ తరువాయి..



డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టబోతున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. డిసెంబర్ 5న ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని సదరు వర్గాలు స్పష్టం చేశాయి. అయితే, కేబినెట్ కూర్పు ఇంకా పూర్తి కాని కారణంగా.. ఆ రోజు సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు మాత్రమే ప్రమాణం చేస్తారని సదరు వర్గాలు తెలిపాయి. సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌ల ప్రమాణ స్వీకారం ఉ ఒటుందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. అయితే, ఇందుకు షిండే వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ కారణంగానే మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం జరుగుతున్నట్లు కనిపిస్తోంది.

## కొత్తగా మూడు చట్టాలను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

మూడవపేజీ తరువాయి..

కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ అండ్ ద ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు చట్టాలను ఇటీవల కేంద్ర సర్కారు రద్దు చేసింది. కొత్త మూడు న్యాయ చట్టాలను వంద శాతం అమలు చేసిన నగరంగా చండీఘడ్ నిలిచింది. ఈ నేపథ్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలు, ప్రాముఖ్యతకు లోటు రాకుండా భారతీయ న్యాయ సంహిత రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆశయాల దిశగా అడుగులు వేసేందుకు కొత్త క్రిమినల్ చట్టాలను ఉపయోగపడుతాయన్నారు. కొత్త చట్టాలతో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. డిజిటల్ ఆధారాలు, టెక్నాలజీ ఏకీకరణతో.. ఉగ్రవాదంపై పోరాడేందుకు సులువు అవుతుందని, ఉగ్రవాదులు.. ఉగ్ర సంస్థలు తప్పించుకోలేని రీతిలో కొత్త చట్టాలు పకడ్బందీగా ఉన్నట్లు ప్రధాని తెలిపారు. గతంలో ఉన్న క్రిమినల్ చట్టాలు భారతీయుల్ని శిక్షించాలన్న ఉద్దేశంతో ఉన్నాయని, వాళ్లను బానిసలుగా చూసే విధంగా చట్టాలను ఉన్నట్లు చెప్పారు. బానిసల కోసం చట్టాలను మనం ఎందుకు అమలు చేయాలని ప్రధాని ప్రశ్నించారు. బ్రిటీష్ కాలం నాటి మైండ్‌సెట్ నుంచి దేశ ప్రజలు బయటపడాలన్నారు.

## సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను రాయితీ లేదు

**లోక్‌సభలో మంత్రి పంకజ్ చౌదరి స్పష్టీకరణ**

న్యూఢిల్లీ,డిసెంబర్3(ప్రజాజ్యోతి): సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను రాయితీ కల్పించే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్పష్టం చేసింది. ఆదాయపు పన్ను చట్టంలో సవరణలు కోరుతూ అనేక ప్రతిపాదనలు, బడ్జెట్ కసరత్తులో భాగంగా ప్రతి సంవత్సరం స్వీకరిస్తారు. అయితే ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో సీనియర్ సిటిజన్లకు సంబంధించిన మినాహాయింపుల వంటి ప్రతిపాదనలేవి పరిశీలనలో లేవని ఇటీవల పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధుల సంక్షేమ సంఘాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుండి సీనియర్ సిటిజన్ల కోసం ఆదాయపు పన్ను సవరణను కోరుతున్నాయా?, అలాగే సీనియర్ సిటిజన్లకు వార్షిక ఆదాయం రూ.7.5 లక్షల వరకు పన్ను రాయితీ కల్పించాలని, రూ.10 లక్షల వార్షిక ఆదాయం వరకు 5 శాతం ఆదాయపు పన్ను విధించాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తుందా?, సీనియర్ సిటిజన్ల జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం పెట్టుబడిపై పన్ను మినహాయింపు ఈ ఆర్థిక సంవత్సరం నుండి రూ. 1.5 లక్షల నుండి రూ. 3 లక్షలకు సవరించబడుతుందా? అని సభ్యులు అడిగిని ప్రశ్నలేవి ప్రతిపాదనల్లో లేవని స్పష్టం చేశారు. రేంద్ర మోడీ 3.0 ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ కోసం దేశం ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో సీనియర్ సిటిజన్లకు విషయంలో స్పష్టత వచ్చిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. సాధారణంగా ఆర్థిక మంత్రి ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. జూలైలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ ప్రభుత్వం జూలైలో ఆవిష్కరించిన కేంద్ర బడ్జెట్‌లో అనేక పన్ను మార్పులను ప్రకటించింది. కొత్త పన్ను విధానంలో జీతం పొందే ఉద్యోగులకు ఆర్థిక సంవత్సరంలో రూ. 17,500 వరకు పొదుపు ఉండేలా బడ్జెట్‌లో పన్ను రేటు నిర్మాణంలో కొన్ని మార్పులు చేశారు. ఉద్యోగులకు లభించే స్టాండర్డ్ డిడక్షన్‌ను 50 శాతం పెంచి రూ. 75,000కి పెంచారు. పెన్షనర్లకు కుటుంబ పెన్షన్‌పై తగ్గింపును రూ. 15,000 నుండి రూ. 25,000కి పెంచారు. సుమారు నాలుగు కోట్ల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూర్చేందుకు గత బడ్జెట్ చర్యలు తీసుకున్నారు. అలాంటి చర్యలేవి ఈ బడ్జెట్‌లో ఉండే అవకాశం లేదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## పెళ్లి పీటలెక్కనున్న పివి సింధు

### 22న స్టార్ బ్యాడ్మింటన్ వివాహం
### హైదరాబాద్‌కు చెందిన వెంకటదత్తసాయితో మనువు
### 22న ఉదయపూర్‌లో పెళ్లి..24న హైదరాబాద్‌లో రిసెప్షన్

హైదరాబాద్,డిసెంబర్3(ప్రజాజ్యోతి):భారత బ్యాడ్మింటన్ స్టార్, డబుల్ ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు పెట్టిపీటలు ఎక్కబోతోంది. త్వరలో పెళ్లి చేసుకోబోతోంది. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయిని సింధు మనువాడనుంది. వీరి వివాహం ఈనెల 22న ఉదయ్‌పూర్‌లో అంగరంగా వైభవంగా జరగనుంది. ఈ విషయాన్ని సింధు తండ్రి పీవీ రమణ వెల్లడించారు. కాగా, సింధు పెళ్లి చేసుకునే వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు కుటుంబాలకు ఎప్పటినుంచో పరిచయం ఉంది. ఆ పరిచయం కాస్తా ఇప్పుడు బంధుత్వంగా మారబోతోంది. 'మా రెండు కుటుంబాలకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. కానీ నెల క్రితమే పెళ్లి ఖాయమైంది. జనవరి నుంచి సింధు వరుస టోర్నీలు ఆడబోతోంది. అందుకే సాధ్యమైనంత తొందరగా పెళ్లి చేయాలని భావించాం. డిసెంబర్ 22న పెళ్లి వేడుక జరిపించేయాలని ఇరు కుటుంబాలు నిర్ణయించుకుని ముహూర్తం పెట్టించాం. 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఉంటుంది. వచ్చే సీజన్ చాలా ముఖ్యమైనది కాబట్టి సింధు త్వరలోనే ప్రాక్టీస్ కూడా మొదలుపెడుతుంది' అని ఆమె తండ్రి పీవీ రమణ తెలిపారు. ఇక డిసెంబర్ 20న సింధు పెళ్లి వేడుకలు మొదలు కానున్నాయి. సింధు పెళ్లి ప్రకటనతో ఆమెకు కాబోయే భర్త గురించి నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు. ఆయన ఎవరు, ఏం చదువుకున్నారు..? వంటి వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో వెంటక దత్త సాయి గురించి ఆసక్తికర విషయాలు మీకోసం.. హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయి ఫౌండేషన్ ఆఫ్ లిబరల్ అండ్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ నుండి లిబరల్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌లో డిఎ÷-లొమా పొందారు. 2018లో గ్యాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఫ్లేమ్ యూనివర్సిటీ నుంచి అకౌంటింగ్, ఫైనాన్స్‌లో బీబీఏ పట్టా అందుకున్నారు. ఇక బెంగళూరులోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో డాటా సైన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ కూడా పూర్తి చేశారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)తోనూ అతడికి అనుబంధం ఉన్నట్లు తెలిసింది. ఇప్పటి వరకూ అందుబాటులో ఉన్న సమాచారం మేరకు.. జేఎస్‌డబ్ల్యూలో (జిందాల్ సౌత్ వెస్ట్) వెంటక దత్త సాయి తన కెరీర్‌ను మొదలు పెట్టినట్లు తెలిసింది. అక్కడ అతను సమ్మర్ ఇంటర్న్‌గా, ఇన్-హౌస్ కన్స్‌ల్టెంట్‌గా పనిచేశారు. తన విధుల్లో భాగంగా జేఎస్‌డబ్ల్యూ యాజమాన్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతోనూ కలిసి పనిచేసినట్లు తెలిసింది.



**SSC మెమో పోయినది**

పేరు: భుక్య రోజ, పుట్టిన తేది: 27/07/1995
ఇంటి నం. 3-107 మైసమ్మ వాగు తాండ హుస్నాబాద్ మండలం, అంతక్క పేట, జిల్లా సిద్దిపేట, SSC మెమో రోల్ నెం 1033131651
2010 20 కెజిబివి, హుస్నాబాద్, కరీంనగర్.
సిద్దిపేట నుండి కరీంనగర్ వెళ్తుండగా మార్గమధ్యలో గుండ్లపల్లి వద్ద పడిపోయినది. దొరికిన వారు సంప్రదించగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9666970877

**CHANGE OF NAME**

I, SYED AFSAR S/O SYED AMEER (old name) born on 04-06-1976 at Nirmal earlier was Holding Passport No. C5191554 DT: 26-11-2024 hereby changing my Name and henceforth in future I would be known as SYED AFSAR MOHIUDDIN S/O SYED AMEER (new name) H.No. 7-2-83/54-1 Indranagar, Nirmal-504106 Telangana State.

DECLARANT.
SYED AFSAR MOHIUDDIN
S/O SYED AMEER
Place: Nirmal
Date: 04-12-2024

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

**టెండరు ప్రకటన నం.74 to 78_DRM_W_HYB dt. 02.12.2024**
PUB/1199

భారత రాష్ట్రపతి తరపున, డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు **ఇ-ప్రొక్యూర్‌మెంట్** ద్వారా కింది పనుల కోసం **30.12.2024న 15.00 గంటల** వరకు ఓపెన్ టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

**1. టెండర్ నంబర్:** 74_DRM_W_HYB
పని పేరు: ఎ) లాలాగూడలోని స్క్రాప్ డిపోలో PSC విడుదల చేసిన స్లీపర్‌లతో 50 సంఖ్యల పరిమాణంలో (ఒక్కొక్కటి 8.58mx6.92) స్క్రాప్ బిన్‌ల నిర్మాణం. బి) CWS/LGD-DHMU షెడ్ 150M X 9.7 (11.03.42.21.4.52.001)తో పాటు ట్రాక్‌ల వద్ద ఫ్లోరింగ్. **సుమారు విలువ : (రూ.)** 1,69,01,549.00 **EMD : (రూ.)** 2,34,500

**2. టెండర్ నంబర్:** 75_DRM_W_HYB
పని పేరు: హైదరాబాద్ డివిజన్: 7వ బెటాలియన్/ RPSF/మౌలా అలీ, హైదరాబాద్‌లో స్టోర్ రూమ్‌లతో కూడిన యూనిట్ డ్రై అండ్ వెట్ క్యాంటీన్ కోసం ఒక డబుల్ స్టోరీ బిల్డింగ్ నిర్మాణం. బి)హైదరాబాద్ డివిజన్: 7వ బెటాలియన్/ RPSF/ మౌలా అలీ, హైదరాబాద్‌లో ఒక డబుల్ స్టోరీ బిల్డింగ్ నిర్మాణంలో 8 నంబర్ల స్టోర్ రూమ్ (20ft x 30ft ప్రతి గది) **(11.03.64.24.3.52.002, 11.03.64.24.3.52.003) సుమారు విలువ : (రూ.)** 2,78,45,811.82 **EMD : (రూ.)** 2,89,200

**3. టెండర్ నంబర్:** 76_DRM_W_HYB
పని పేరు: ఎ) HYB Div:- SC-MUE సెక్షన్: నిజామాబాద్ : ఆప్రాన్ రోడ్డు నెం.1లో విరిగిన పీఎస్‌సీ స్లీపర్ల భర్తీ మరియు పంపింగ్ స్లీపర్ల గ్రౌటింగ్. బి) జోనల్ సివిల్ ఇంజినీరింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్-నార్త్ లాలాగూడలో మోడల్ ట్రాక్ నిర్మాణం (Rev) **సుమారు విలువ : (రూ.)** 76,48,851.47 **EMD : (రూ.)** 1,53,000

**4. టెండర్ నంబర్:** 77_DRM_W_HYB
పని పేరు: సికింద్రాబాద్-డోన్ సెక్షన్: సికింద్రాబాద్ మరియు ధోన్ స్టేషన్ల మధ్య వివిధ ప్రదేశాలలో 60 కిలోల రైలు జాయింట్ల ఇన్-సిటు వెల్డింగ్. (మంజూరైన పనులలో భాగం (1) CTR(P)-14.70Kms (2) CTR(P)- 25.93 KmsTRR(P)-0.80Kms (3) CTR(P)-18.71Kms & TRR(P)- 1.10Kms (4) CTR(S)-15.838 KMs & TRR(S)-2.542Kms) (5) TTR -47 Sets & TTR-6 Sets)(11.03.31.24.3.52.001,002,003, 009 & 014) **సుమారు విలువ : (రూ.)** 58,30,247.00 **EMD : (రూ.)** 1,16,000

**5. టెండర్ నంబర్:** 78_DRM_W_HYB
పని పేరు: (1) SSE/PW/WDR అధికార పరిధిలో సెస్ మరమ్మత్తు (2) JKM-BDHN సెక్షన్: SSE/P.W/NZB అధికార పరిధిలో JKM-BDHN విభాగంలో సెస్ మరమ్మతు (3) TFTR-Toe బ్యాంక్- 2.60 Km **సుమారు విలువ : (రూ.)** 3,01,31,452.35 **EMD : (రూ.)** 3,00,700

మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్ **www.ireps.gov.in** ను సందర్శించండి
**డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్/ హైదరాబాద్**
A1533

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 04 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 206 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:25 AM , సూర్యాస్తమయం : 05:52 PM. దిన ఆనందాది యోగము : పద్మ యోగము , ఫలితము: ఐశ్వర్య ప్రాప్తి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఎన్‌కౌంటర్ పరిణామాలు, పంచనామాపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

**తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం**

**ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ**

హైదరాబాద్,డిసెంబర్3(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏటూరునాగారం ఎన్‌కౌంటర్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మరణించిన విషయం తెలిసిందే. అయితే తన భర్త

మిగతా 2లో..

## హైడ్రాకు భారీగా నిధులు కేటాయింపు

**రూ.50 కోట్ల నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు**

హైదరాబాద్,డిసెంబర్3(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, పార్కుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా కు తెలంగాణ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించింది. మంగళవారం, హైడ్రా కార్యాలయ నిర్వహణకు, వాహనాల కొనుగోలుకు రూ.50 కోట్ల నిధులు విడుదల చేస్తూ పురపాలక శాఖ

మిగతా 2లో..

# హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుస్తాం

## హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా

- ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు
- నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా?
- కిషన్ రెడ్డిని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం
- నిద్రలు చేయడం మాని నిధులు తీసుకురండి
- ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకురాలేదు
- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలి
- కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి
- పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్
- ప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ దే
- రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో రైజింగ్ ఉత్సవాలు



హైదరాబాద్,డిసెంబర్3(ప్రజాజ్యోతి): హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద గల హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ లో హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రైజింగ్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రపంచం మొత్తం

మిగతా 2లో..

## భవనాల లేఔట్ల అనుమతులు మరింత సరళం

- బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం
- రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం
- నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం
- ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి



హైదరాబాద్,డిసెంబర్3(ప్రజాజ్యోతి): భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో

మిగతా 12లో..

## ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం
- రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు
- ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు
- ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన
- లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన

12లో

## పంచాయతీరాజ్ చట్టసవరణపై ప్రభుత్వం కసరత్తు

- రిజర్వేషన్ల కాలపరిమితిలో మార్పుకు సన్నద్ధం
- కలెక్టర్, ఉప సర్పంచ్ అధికారాలకు కోతవిధించే అవకాశం
- త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా



హైదరాబాద్,డిసెంబర్3(ప్రజాజ్యోతి): తెలంగాణలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా మోగనుంది. అయితే అది బీసీ కులగణన తర్వాతే. అందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో 12,992 పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్ కాల పరిమితి ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు నడుస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంచుతామని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల హామీ

మిగతా 12లో..

## తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం

- హరీష్‌రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు
- లక్ష కేసులు పెట్టినా సరే
- ప్రజా కోర్టులో నీకు శిక్ష తప్పదు : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి): తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులు సంచలనం సృష్టిస్తున్నాయి. ఇప్పటికే పలువు అధికారులను విచారించి అరెస్టు చేశారు. లీడర్లకి కూడా నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని చెప్పారు. ఈ మధ్య ఒకరిద్దర్ని విచారించారు. ఇంతలో మరో సంచలన నమోదు అయింది. ఇప్పుడు ఏకంగా మాజీ మంత్రి హరీష్‌రావుపైనే ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయింది. ఫోన్ ట్యాప్ చేసి అక్రమ కేసులు పెట్టి వేధించారని చక్రధర్ అనే వ్యక్తి మాజీ మంత్రి హరీష్‌రావుపై ఫిర్యాదు చేశారు. హరీష్ రావు, మాజీ డిసిపి

మిగతా 12లో..




## నేడు విద్యార్థులకు న్యాస్ పరీక్షలు

### ఎంఈఓ ఆర్.అశోక్ కుమార్

అలంపూర్, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో బుధవారం విద్యార్థులకు ఎన్ ఏ ఎస్ (నేషనల్ అచీవ్ మెంట్ సర్వే) పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఆర్.అశోక్ కుమార్ మంగళవారం తెలిపారు. మండల పరిధిలోని నాలుగు పాఠశాలల విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. క్యాతూరు గ్రామంలోని రెండు ప్రభుత్వ పాఠశాలలు, మాంటిస్సోరి ప్రైవేట్ పాఠశాల, గురుదేవ్ ప్రైవేట్ పాఠశాల ఎంపికైనట్లు తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి 30 మంది విద్యార్థులు చొప్పున మొత్తం 120 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించేందుకు జాతీయ స్థాయిలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు.

## మీడియాపై దురుసుగా మాట్లాడితే ఊరుకోం

### –దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 03:

జాన్ మాట్లాడుతూ, ఏకుల సంఘాలు అయినా మీడియాపై దురుసుగా మాట్లాడితే సహించేది లేదని దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ఆరోపించారు.మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రెండు రోజుల క్రితం పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన మాలల సింహ గర్జన మీటింగ్ లో మాలల మీటింగ్ కు రాకపోతే మీడియాను తాటతీస్తాం అనిపించడం హేయమైన చర్య అని ఆరోపించారు.మీటింగ్ కు రాని పేపర్ అండ్ మీడియాను తాటతీస్తాం అంటూ మీడియాను కించపరిచే విధంగా మాలల సభలో మాట్లాడిస్తున్న వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ పత్రికలు,చాన్నళ్ళలో పనిచేస్తున్న విలేకరులు ఏకతాటి పైకి వచ్చి ఇలాంటి వారికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మీడియా కలంతోనే బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభమైన మీడియా పట్ల కించపరచిన వారిపై తగు చర్యలు తీసుకోవాలి. వెంటనేమీడియా వారికి క్షమాపణలు చెప్పాలి.



## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 03:

గద్వాల్ జిల్లా మల్దకల్ మండలంలో ప్రపంచ దివాంగుల హక్కుల దినోత్సవం తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించడం





జరిగింది. వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మాట్లాడుతూ,, 2016 సంవత్సరంలో దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హక్కులు సౌకర్యాలు గురించి మాట్లాడడం జరిగింది ర్యాలీ కూడా చేయడం జరిగింది. మల్దకల్ సంత బజార్ నుండి గద్వాలకు పోయే మెయిన్ రోడ్డు వరకు ఊరేగింపు కార్యక్రమం చేయడం జరిగింది. నినాదాలతో ఇటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ వ్యవసాయ ఉట్టిదారుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు. అర్జున.వెంకటేశ్వర్లు.తదితరులు పాల్గొని ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా జరపడం జరిగింది.

## ఉమామహేశ్వర క్షేత్రానికి విరాళం అందజేత

నాగర్ కర్నూల్ డిసెంబర్ 3( ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిలుతున్న ఉమామహేశ్వర క్షేత్రంలో వనపర్తి జిల్లాకు చెందిన విజయలక్ష్మి మంగళవారం తన భర్త కీర్తిశేషువులు నరసింహారెడ్డి జ్ఞాపకార్థం







ఉమామహేశ్వర క్షేత్ర నిత్య అన్నదానికి 25వేల రూపాయల విరాళం అందజేయడం జరిగిందని ఆలయ ఈవో శ్రీనివాసరావు ఉమామహేశ్వర చైర్మన్ బి మాధవరెడ్డి పేర్కొన్నారు. అనంతరం విరాళం అందజేసిన వారికి ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. అదేవిధంగా వనపర్తి జిల్లాకు చెందిన విజయలక్ష్మి కుటుంబ సభ్యులు అన్నదానంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో భక్తులు కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు

# అయిజలో ప్రైవేట్ ఆస్పత్రుల మాఫియా

### సర్జరీల ద్వారా కాన్పులు చేయడమే వారి లక్ష్యమా ?

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 03

అలంపూర్ నియోజకవర్గం ఐజా మండల కేంద్రములోని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజలను దోచుకు తింటున్న మాఫియాగా తయారైనది ప్రజలనుకుంటున్నారు. కొన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో పేరుకు మాత్రమే మల్టీ స్పెషాలిటీ అందులో వైద్యం మాత్రం కొన్ని వ్యాధులకు మాత్రమే పరిమితమైనది. బోర్డులను చూసి మోసపోయి వైద్యానికి వెళ్లే జనాలు ఉన్నారు. మల్టీస్పెషల్టి అనగా అన్ని సౌకర్యాలు మరియు అన్ని వ్యాధులకు సంబంధించిన డాక్టర్స్ ఉండాలి.కానీ కొన్ని వ్యాధులకు మాత్రమే పరిమితమై ప్రజలను మాయచేసి దోచుకు తింటున్నారు.కొన్ని క్లినిక్ లు మరి దారుణంగా తయారయ్యాయి బయట బోర్డుకి మాత్రం స్పెషలిస్ట్ డాక్టర్ల పేర్లు వ్రాయించి,ఆ స్పెషలిస్టులను వారానికి ఒకసారి చుట్టపుచూపుగా బయటినుండి పిలిపించి మిగతా రోజుల్లో లోకల్ డాక్టర్లతో మేనేజ్ చేయిస్తూ, ప్రజలను ఏ మార్చి డబ్బులను దండుకుంటున్నారు. ఇదేమిటి ప్రశ్నించే నాధుడే లేడు.డాక్టర్లు,ఆర్థోపెడిక్,ఎండి గైనిక్,న్యూరో,జనరల్ నర్జన్,యూరాలజిస్ట్,డెంటల్,సైకాలజీస్ట్, కార్డియాలజిస్ట్,ఐ డాక్టర్ , ఇ.యన్. టి. మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి అనగా కనీసం పైన ఉన్న డాక్టర్లు కొంత మంది స్పెషలిస్టు డాక్టర్లు తప్పక ఉండవలసిన ఆసుపత్రి.తెలంగాణా చౌరస్తాలో ఒక హాస్పిటల్ కు మల్టిస్పెషాలిటి హాస్పిటల్ అని పేరు పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారు.అందులో గర్భిణీలకు మాత్రమే చూస్తారు.దాదాపు అయిజలో ఉన్న అన్ని ప్రవేటు ఆసుపత్రులు పరిస్థితి ఇంతే.వచ్చిన గర్భిణీ కేసులను సాధారణ కాన్పు అయ్యేలా చూడాలి కానీ అలా చేయకుండా త్వరగా కాన్పు కావడంలేదు,కాన్పు కష్టంగా ఉంది సర్జరీ చేయాలంటూ కుటుంబీకులపై ఒత్తిడి తీసుకువచ్చి సర్జరీకి సిద్ధం చేస్తారు.ఒకవేళ





గర్భిణీలకు సర్జరీ చేయాల్సి వస్తే కర్నూలు లేదా గద్వాల నుండి సర్జరీ డాక్టర్లను కమిషన్ల పద్ధతిలో మాట్లాడుకుని పిలిపిస్తారు.గ్రామాల నుండి లేదా టౌన్ నుండి ఎవరైనా గర్భిణీ స్త్రీ నొప్పులతో హాస్పిటల్లో అడ్మిట్ అయితే ఆ గర్భిణీ కుటుంబ సభ్యులతో ఒక రేటు మాట్లాడుకుని వారు సమ్మతించిన తర్వాతే బయటి నుంచి సర్జరీ డాక్టర్లను పిలిపించి ఆపరేషన్ల ద్వారా కాన్పులు చేయిస్తారు. ఒకవేళ బయటి నుంచి వచ్చే డాక్టర్లు ఏమాత్రం ఆలస్యమైనా గర్భిణీల పరిస్థితి ఏమిటి ? ఐజలో ఉన్న కొన్ని ప్రైవేటు హాస్పిటల్ చాలా మటుకు ఇదే పద్ధతిలో వేలకు వేలు రేటు మాట్లాడుకుని,అవసరం లేకున్నా పేషేంట్లను భయభ్రాంతులకు గురి చేసి సర్జరీ ద్వారా పిల్లల కాన్పులు చేస్తున్నారని ప్రజలనుకుంటున్నారు. ఎందుకంటే మాములు కాన్పుల ద్వారా ఆదాయం ఉండదు కాబట్టి సర్జరీల ద్వారానే కాన్పులు చేస్తున్నారు. పిల్లల కావాలనుకునే వారు ముందుగానే ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తూ,తొమ్మిది నెలల వరకు అదే ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల, కాన్పుల కొరకు కూడా అదే ఆసుపత్రులను ఆశ్రయించడంజరుగుతుంది.అందువల్ల వారు డిమాండ్ ఏంత చేస్తే అంత డబ్బులను దారపోస్తూ ఉన్నారు. క్లిష్ట సమయాలలో గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల వైపు మొగ్గుచూపరు. ఇదొక రకం.ఇంకొక రకం మల్టిస్పెషాలిటి ఆసుపత్రుల పరిస్థితి ఎలా ఉంటుందంటే ఏ అర్ధరాత్రో ప్రమాదాలు జరిగిన క్షతగాత్రుల కేసులు ప్రవేట్ ఆసుపత్రికి వస్తే అక్కడ ఉన్న సిబ్బంది డాక్టర్ లేడనో,నిద్రపోయాడనో సమాధానం వస్తుంది,ఒకవేళ తప్పని పరిస్థితుల్లో ఆసుపత్రిలోకి పేషేంటుని చేర్చుకొని డాక్టర్ ను పిలిస్తే నిద్రమత్తులో అరకొర వైద్యం చేస్తూ కాస్త సీరియస్ గా ఉంది గద్వాలకు లేదా కర్నూల్ కి వెళ్లండని సిఫారసు చేస్తూ క్షతగాత్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.కొన్ని ఆసుపత్రులు జరగరానిది జరిగితే మాకెందుకొచ్చింది ఈ తిప్పలు అంటూ క్షతగాత్రులను చూడడమే మానేశారు.పేరుకు మల్టిస్పెషాలిటి ఆసుపత్రి 24 గం "వైద్యసేవలు అంటూ బోర్డులు ఉంటాయి. కానీ పైన కనబరిచిన వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండరు. ఉంటే ఈ పరిస్థితి రాదని ప్రజలు భావిస్తున్నారు.

**ఆసుపత్రి స్థితిగతులు**

ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు ఉండవు.ఫైర్ ప్రమాదాలు జరిగితే సరియైన ఫైర్ బకెట్లు ఉండవు.వాహనాలకు పార్కింగ్ ఉండదు.పేషేంట్ల వెంట వచ్చే బంధువులకు సరియైన వసతులు ఉండవు.చలికి వానలకు బయటనే ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది.కావున దీనికి సంబంధించిన ప్రభుత్వ అధికారులు ఇటువంటి ఆసుపత్రులపై నిఘా ఉంచి అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వివరణ,జిల్లా వైద్య అధికారిని చారవాణిలో సంప్రదించగా ఇటువంటివి మాదృష్టికి కూడా వచ్చాయి.జిల్లా కేంద్రంలో మరియు మండలాల్లో నిఘా విభాగం ఏర్పాటు చేసి ఇటువంటి ఆసుపత్రులపై త్వరలో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప తెలిపారు.

## వరి ధాన్యాన్ని తక్కువ రేటుకు అమ్ముకోవద్దు

### రైతులకు సూచించిన కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

రైతులు ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోవద్దని, రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు సన్న రకానికి 500ల రూపాయల బోనస్ అందిస్తుందని, రైతులు తమ తొందరపడి ప్రైవేటు వ్యక్తులకు వరి ధాన్యం అమ్మి నష్టపోవద్ద అని కలెక్టర్ సూచించారు. ఈ క్రమంలో ఆయన రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వరి ధాన్యం అకాల వర్షాలకు తడవకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు





ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల గ్రామా రైతు వేదిక వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సన్నరకం వరికి రూ.500ల బోనస్ ఇవ్వాలన్నారు. ఎంత ధాన్యం కేంద్రానికి వచ్చిందని ఆయన ఆరా తీశారు. రైతుల నుంచి ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తామని, ట్రాన్స్‌ఫోర్ట్, గోనె సంచులు, ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు అసౌకర్యం జరగకుండా వెంటనే రైస్ మిల్లుకు తరలించే ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో కలెక్టర్ రైతులకు కీలక సూచనలు చేశారు. తక్కువ రేటుకు అమ్ముకోవద్దు అని తెలిపారు. ప్రభుత్వం ద్వారానే అమ్ముకోవచ్చని పూర్తి గిట్టుబాటు ధర తో పాటు సన్న రకానికి 500ల బోనస్ లభిస్తుందన్నారు. తేమ శాతం పరిశీలించి వెంటనే కొనుగోలు చేసి అందుకు మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో నేరుగా జమ చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉన్న నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చునని, వాటిని వెంటనే సరి చేస్తామని తెలియజేశారు. కలెక్టర్ వెంట వరి కొనుగోలు కేంద్రం నిర్వహణకులు రైతులు తదితరులు ఉన్నారు.

## జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

–ప్రభుత్వం చేపట్టినటువంటి కులగణాల్లో కొందరు మార్పులు చేర్పులు చేస్తూ ఉన్నారు
–ఏకులం వారు ఆ కులం పేరు చెప్పాలి కానీ కులం కానీ కులం పేరు చెబుతున్నారు
**-సర్వే చేస్తున్న అధికారులను తప్పుతో పట్టిస్తున్నారు -ఏఅధికారి కూడా బలి కాకూడదు అనేది మా నైజం**
–అటు వారిపై చర్యలు తీసుకోవాలి

గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 03:

గద్వాల జిల్లాలో జాయింట్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు అనంతరం వారుమాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లా లో కొందరు బీసీ,కుర్మలు తప్పుడు మార్గంలో ఎస్సి కుల ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు కుట్రలు చేస్తూనారు.ప్రభుత్వం చేపట్టిన కులగణనలో ప్రభుత్వ వారు ఎవ్వరూ ఏకులం చెపితే అదే వ్రసుకోండి అంటూ ఆదేశాలు ఉండడం తో.దీనిని ఆసరాగా తీసుకుని సర్వే అధికారులను తప్పు దోవ పట్టించి మేము మదాసి,మధారి కుర్వలం అంటూ తప్పుగా రాయిస్తున్నారు.దీనితో ఎస్సి సమాజిక వర్గాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇట్టి విషయంలో గతంలోనే ఉమ్మడి జిల్లా కలెక్టర్ టికే. శ్రీ దేవీ కి ఒక కమిటీ వేసి ఈ జోగులాంబ గద్వాల జిల్లాలో మాదాసి. మాదారు కూర్వలు లేరు ఈ ప్రాంతంలో ఉన్నది బీసీ కుర్మలే అనీ నివేదిక అప్పటి ప్రభుత్వానికి పంపించాము.అయినా కొందరు బీసీ.కుర్మలు తమవైఖరిమార్చుకోకుండా తమ రాజకీయ లబ్దికోసం కుట్రలు చేస్తూన్నారు.ఇట్టి కుట్రలలో ఏఅధికారి కూడా బలి కకుండా వాస్తవ దృక్పథం ముందుకు సాగాలని ఇందుకు అణుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించడం జరిగిందీ.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొంకల భీమన్న మాదిగ. ఎంఎస్ పి జిల్లా కన్వీనర్. ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అద్యక్షుడు ఐజ రాజు ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అదికార ప్రతినిధి గద్వాల అశోక్ మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు పూడూరు చిన్నయ్య ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బిచిపల్లి.తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

నాగర్ కర్నూల్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదరా మండలం మద్దిమడుగు గ్రామంలో స్వయంభుగా నల్లమల్ల ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ మద్దిమడుగు ఆలయ చైర్మన్ దేశవత్ రాములు నాయక్, చందు నాయక్ వెంకట్రామ్ నాయక్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో పాటు బొకే అందించే ఘనంగా సత్కరించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్యమడుగు ఆలయ చైర్మన్ దేశవత్ రాములు నాయక్, నాయకులు చత్రు నాయక్, మద్దిమడుగు ఆలయ ఈవో రంగాచారి అర్చకులు నాయకులు తదితరులు పాల్గొన్నారుజ





## అంగవైకల్యం శరీరానికి కానీ సంకల్పానికి కాదు

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
### దివ్యాంగుల అభివృద్ధికి పూర్తిస్థాయిలో అండగా ఉంటా ం
### నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

అంగ వైకల్యం శరీరానికి కానీ సంకల్పానికి కాదని దివ్యాంగులు మనోధైర్యంతోఅన్నిరంగాల్లో రాణించాలని, దివ్యాంగులకు పూర్తిస్థాయిలో అండగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సాయి గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్





సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం చేశారు ఇద్దరు దివ్యాంగులకు ల్యాప్టాప్ లను, రాష్ట్ర, జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడల్లో మొదటి, రెండవ స్థానాల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని, కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగం దివ్యాంగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.నాగర్ కర్నూలు జిల్లాలో 21,794 మంది వివిధ లోపాల దివ్యాంగులు ఉన్నారని, 12,777 మంది దివ్యాంగులకు ప్రభుత్వం నుండి 4016 రూపాయల పింఛన్ అందుతుందని తెలిపారు. దివ్యాంగులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను జిల్లా స్థాయిలో పరిష్కరించే సమస్యలను పరిష్కరిస్తామని, రాష్ట్రస్థాయి లో పరిష్కరించే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అసలైన దివ్యాంగులకు కాకుండా ఇతరులకు ఎవరికైనా సదరం సర్టిఫికెట్లు అందినట్లయితే వెరిఫికేషన్ చేయించి నిలుపుదల చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లలో నాలుగు శాతం రిజర్వేషన్ నుండి ఐదు శాతం పెంపుదలకు ప్రభుత్వం దృష్టికితీసుకెళ్తామన్నారు.దివ్యాంగుల రుణ మంజూరుకు సంబంధించి బ్యాంకర్లతో ఎమ్మెల్యేలు, ఎంపీ తో చర్చించి, అత్యధికంగా రుణాలు అందేలా కృషి చేస్తామన్నారు సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కృత నిశ్చయంతో ఎల్లవేళలా పనిచేస్తుందని చెప్పారు.వైకల్యం అనేది శరీరానికే కానీ, సంకల్పానికి కాదని కలెక్టర్ అన్నారు. తాము ఎవరికీ తీసిపోమని నిరూపిస్తూ అన్ని రంగాల్లో ముందుకు పోతున్న దివ్యాంగులందరికీ ప్రపంచ దివ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు'అని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ..దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. శారీరక లోపాలను అధిగమించి నేడు దివ్యాంగుల సైతం అన్ని రంగాల్లో దూసుకొని వెళున్నారని తెలిపారు.ఆత్మవిశ్వాసానికి ప్రతీక దివ్యాంగులని అన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు, సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని, అసెంబ్లీలో కూడా చర్చిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తాను ఎల్లవేళలా పిలిస్తే పలుకుతానని, మీ అందరికీ అందుబాటులో ఉంటూ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు, నాగర్ కర్నూల్ పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసే లేఅవుట్లు యందు స్థలాలను కూడా దివ్యాంగులకు కేటాయించేలా కృషి చేస్తానన్నారు. పలువురు దివ్యాంగ నాయకులు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తమ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా 2009లో దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం 300 రూపాయలు నెలకు అందిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నుండి 200 రూపాయలు అందించేదని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 300ల రూపాయలు అందిస్తుందని, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4016 రూపాయలు అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మరో రెండు వేల రూపాయలు పెంచాలని పలువురు దివ్యాంగులు డిమాండ్ చేశారు. దివ్యాంగుల సమస్యలకు ఎమ్మెల్యే, కలెక్టర్ అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా డి డబ్ల్యూఓ రాజేశ్వరి, డిఆర్డిఏ అదనపు పీడీ లక్ష్మీనారాయణ, సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, రాష్ట్ర, జిల్లా స్థాయి దివ్యాంగ నాయకులు కందనూరు నిరంజన్, రాజశేఖర్, శ్రీశైలం, శంకర్, రవి, తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న వేణుగోపాల్ స్వామి యూత్ సభ్యులు

**పర్వతగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పెండ్యాల సుమన్ అక్టోబర్ నెలలో అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. మృతినికి మూడు సంవత్సరాల కూతురు భార్య వున్నారు. గుడివాడ వేణుగోపాలస్వామి యూత్ అసోసియేషన్ సభ్యులు మానవత్వంతో తోచిన ఆర్థిక సహాయం చేసి పాప శ్రీ ఆద్య పేరిట పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన పథకంలో 86000 వెయిల రూపాయలు జమ చేశారు. ఈ కార్యక్రమంలో వేణు గోపాల్ స్వామి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారుల ఐక్యత చాటాలి...!

* ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు సందెల సునీల్ కుమార్



**సంగెం,(ప్రజాజ్యోతి):** స్వరాష్ట్రం, స్వపరిపాలన, నీళ్ళు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవ నినాదాలతో బలిదశ తెలంగాణ ఉద్యమం ఉగ్రరూతలూగిందని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సందెల సునీల్ కుమార్ అన్నారు.మంగళవారం రోజున ఉద్యమకారుల సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ముందుగా మలిదశ ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా అమరుడైనటువంటి శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉద్యమకారుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సందెల సునీల్ కుమార్ మాట్లాడుతూ..సబ్బండ వర్గాలు ఉద్యమంలో పాల్గొన్నాయి. తొలి దశ ఉద్యమంలో 369 మంది అమరులు కాగా,మలిదశ ఉద్యమంలో సుమారు 1300 మంది అమరులయ్యారన్నారు.2017వ సంవత్సరంలోనే ఉద్యమకారుల సంఘాన్ని స్థాపించి అనేక కార్యక్రమాలు చేపట్టామని ఆయన అన్నారు.ఉద్యమకారులకు జరుగుతున్నటువంటి అన్యాయాల పైన ఎప్పటికప్పుడు పోరాటం చేస్తున్నామని, దీనికి అందరూ ఉద్యమకారులు కలిసి రావాలని అన్నారు.కొన్ని ఉద్యమ సంఘాలు,ఉద్యమ ఫోరామ్ ల పేరుతో కొత్తగా కొన్ని సంఘాలు పుట్టుకొచ్చి,నిజమైన ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందని అన్నారు.మలి దశ ఉద్యమంలో పాల్గొన్నటువంటి ఉద్యమకారులంతా ఒకే వేదిక పైకి కలిసి రావాలనేటువంటి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని,రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం నాయకులు గుర్రం రఘు,అల్లా బాబు,కాశబోయిన యాకన్న,ఇమ్మడి రవీందర్,గజ్జి సంతోష్,ముద్దసాని వెంకటేశ్వర్లు,వాసిరెడ్డి నరసింహారెడ్డి, సమ్మన్న,కక్కెర్ల వెంకన్న,ఎడవెల్లి దండయ్య,ఓదెల సమ్మయ్య యాదవ్,కమ్మగాని రమేష్,శంకర్ రావు,కోదండరాం,తుప్పరి పరశురాములు,దూడ మొగిలి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ప్రజా పాలన విజయోత్సవాలు

* నర్సంపేట పురపాల సంఘం ఆధ్వర్యంలో 2కే ర్యాలీ




**నర్సంపేట/ప్రజాజ్యోతి:** ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా అర్బన్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా మున్సిపల్ ఆఫీసు నుండి కాకతీయ కళాతోరణం వరకు ర్యాలీని నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమము దొంతి మాధవ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు, గుంటి రజని చైర్పర్సన్ పురపాలక సంఘం నర్సంపేట చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది తథానంతరం మున్సిపల్ కార్యాలయంలో సానిటేషన్ ఉద్యోగుల కొరకు ఇతర సిబ్బంది కొరకు మున్సిపల్ కార్యాలయంలో హెల్త్ క్యాంప్ దొంతి మాధవ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు,జి సంధ్యారాణి అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్,గుంటి రజని చైర్పర్సన్ పురపాలక సంఘం నర్సంపేట చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. తథానంతరం పట్టణంలోని సానిటేషన్ విభాగంలో ఉత్తమ సేవ అందిస్తున్న శానిటేషన్ కార్మికులకు సన్మానించడం,సబ్బులు, ఆయిల్స్ ఇవ్వడం(కిట్స్) జరిగింది. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి శాసనసభ్యులు నర్సంపేట మాట్లాడుతూ. పట్టణమును పరిశుభ్రం గా ఉంచే కార్మికుల ఆరోగ్యం కూడా బాగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో ఈ జోన మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్,ఓర్సుఅంజలి, పెండం లక్ష్మీ, వేముల సాంబయ్య, టీ సంపత్ ఐసి మేనేజర్, ఏ రజనీ జేపీవో, కే రాజేష్ ఏ ఈ, బి.నాగరాజు సానిటరీ ఇన్స్పెక్టర్, ఆర్పీలు మున్సిపల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# 6 అబద్ధాలు..66 మోసాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

* హామీల అమలుపై కాంగ్రెస్ ను ప్రజలు నిలదీయాలి
* రేవంత్ ను ప్రశ్నించే వారంతా మానవ మృగాలేనట..!
* మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో కాంగ్రెస్ కు సంబంధాలు
* బిజెపి నేతలు జన్నే మొగిలి, మోరే రవీందర్ రెడ్డి



**మొగుళ్లపల్లి డిసెంబర్ 03 ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ పార్టీది గ్యారంటీల గారడీ అని, ఎన్నికలకు ముందు అమలు కానీ హామీలిచ్చి, ఎన్నికల తర్వాత గారడీ చేస్తోందని బిజెపి సభ్యత్వ నమోదు జిల్లా ప్రముఖ జన్నే మొగిలి, బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డిలు ఘాటు విమర్శలు చేశారు. మంగళవారం బిజెపి మొగుళ్లపల్లి మండల శాఖ అధ్యక్షుడు చెవ్వ శేషగిరి యాదవ్ అధ్యక్షతన మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి సభ్యత్వ నమోదు జిల్లా ప్రముఖ జన్నే మొగిలి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రజలు నిలదీయాలని, ఎన్నికల హామీలపై ముఖ్యమంత్రి రేవంత్ ను ప్రశ్నించే వారంతా ఆయన దృష్టిలో మానవ మృగాలేనట అని అంటూ వారు చురకలాంటించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో అమలుకు ఆర్థిక వనరులు ఎలా సమకూర్చుకోవాలో కనీసం అవగాహన లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు తాము అది చేశాం..ఇది చేసాం అని చేస్తున్న నేతల ప్రసంగాలను ప్రజలలో ఎండగట్టేందుకు బుధవారం మొగుళ్ళపల్లి మండలంలోని రంగాపురం గ్రామం నుండి బైక్ ర్యాలీని ప్రారంభించడం జరుగుతుందని, ఈ ర్యాలీ మొగుళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి టేకుమట్ల, చిట్యాల మండలాలకు ఈ రెండు మండలాల్లోని వివిధ గ్రామాల నుంచి చిట్యాల మండల కేంద్రానికి ఈ ర్యాలీ చేరుకుంటుందన్నారు. 6 గ్యారంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి, తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ దగాను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ బైకు ర్యాలీని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో కాంగ్రెస్ పార్టీ సంబంధాలు పెట్టుకుని తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ ఎదగకుండా అడ్డుకునేందుకు నీతి మాలిన రాజకీయాలకు తెర లేపారన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలి



**తొర్రూరు, డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి )** డివిజన్ కేంద్రమైన తొర్రూరులో 30 పడకల తో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి లో మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య అన్నారు.పివైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆ సంఘం నాయకులు సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన రోగులకు కనీసం మంచినీరు,మూత్రశాల సౌకర్యం కూడా లేదని అన్నారు.అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని పేరుతో కాలయాపన చేయటం అవసరమగు మందులను అందుబాటులో ఉంచకపోవడం లాంటి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఏడు నెలల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న ఆ ప్రయత్నాలు ఏవి కనిపించడం లేదని ఆయన అన్నారు. 100 పడకల హాస్పిటల్ కు సంబంధించిన స్టాప్ నేడు వైద్య సేవలు అందించకుండా కాలయాపన చేయాల్సి వస్తుందని అన్నారు. పేద సామాన్య ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్ కు పోయి వేలకు వేలు ఖర్చు చేస్తూ వైద్య సేవలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న అవకాశాలు ప్రజలకు దక్కకుండా సరికాదని అన్నారు. దీనిపైజిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని తొర్రూరు 100 పడకల హాస్పిటల్ కి సంబంధించిన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆయన కోరారు. పై సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే తమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని రంగయ్య అన్నారు. పి వై ఎల్ రాష్ట్ర నాయకులు బంగారు శ్రీనివాస్ డివిజన్ కార్యదర్శి ధారావత్ సంతోష్ మురళి , నవీన్ తదితరులు ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల డిమాండ్ లను నెరవేర్చాలి

* టి ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమ్మె నోటీసు



**పర్వతగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి)** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల తెలంగాణ రాష్ట్ర జాక్ కమిటి నిర్ణయం మేరకు డిసెంబర్ 9 నుండి చేపట్టనున్న నిరవధిక సమ్మె నోటీసును పర్వతగిరి టిఎస్ఎస్ఏ జాక్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి గారికి ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల టీఎస్ఎస్ఏ జాక్ నాయకులు మాట్లాడుతూ ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల క్రమబద్దీకరణ మరియు మినిమం టైమ్ స్కేల్ తదితర డిమాండ్లతో ఈ నెల 6,7 వ తేదీలలో జిల్లా కేంద్రాల్లో ధర్నా నిర్వహించడం జరుగునని ప్రభుత్వం నుండి స్పష్టమైన హామి రాని పక్షంలో 9 వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగనున్నట్లు తెలిపారు. ఈ సమ్మెలో సమగ్ర శిక్ష అభియాన్ కింద పనిచేయుచున్న ఎం ఆర్ సి ఉద్యోగులు, కాంప్లెక్స్ స్థాయిల్లో పని చేయుచున్న సీ ఆర్ పిలు, పార్ట్ టైం టీచర్ లు, కేజీబీవిల్లో పనిచేస్తున్న టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ అందరూ ఈ సమ్మెలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా కేంద్రం లో గత సంవత్సరం లో నిర్వహించిన ధర్నా శిబిరానికి హాజరై మద్దతు తెలిపి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులవి న్యాయమైన డిమాండ్లని తాము అధికారం లోకి వస్తె తప్పనిసరిగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల డిమాండ్ లను కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి ని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు ప్రవీణ్, శ్రీనివాస్, లోకేష్, అశోక్, శిల్ప, జయరాజ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## టఫ్ తెలంగాణ ఉద్యమ ఫోరమ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకాంతాచారి 15వ వర్ధంతి



**పర్వతగిరి,డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి)** తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద తెలంగాణ ఉద్యమ ఫోరం మండల అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు పాల్గొని శ్రీకాంతా చారి కి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ అంటేనే విప్లవాల గడ్డ, ఆ గడ్డ మీద పుట్టిన పులి బిడ్డ శ్రీకాంతా చారి అని కొనియాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమం లో కీలక పాత్ర వహించిన కాసోజు శ్రీకాంతా చారి త్యాగం మరువలేదని. శ్రీకాంతా చారి ఉద్యమం ఆగితే తెలంగాణ వస్తదో రాదో అని ప్రాణ త్యాగానికి సిద్దపడి ఎల్ బి నగర్ చౌరస్తా లో అంబేద్కర్ బొమ్మ వద్ద పెట్రోల్ పోసుకొని బగబగ మండే మంటల్లో ప్రాణత్యాగానికి సిద్ద పడి అమరుడైన వ్యక్తి మన శ్రీకాంతా చారి. ఆయన జయంతి వర్ధంతి కార్యక్రమాలను చేయడమే కాకుండా ఆ విద్యార్థి నాయకుడు పేరుతో ఉద్యమ బంధు పథకం పేరు తో ఉద్యమకారులను గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బైరి అశోక్, కార్యదర్శి గఫర్, కోశాధికారి గరుగు రాజు,కత్తుల శ్రీనివాస్, మండల మీడియా కన్వీనర్ ముదురకోల నాగరాజు,పట్టణ అధ్యక్షులు అర్షం కుమార్, మేరుగు వెంకన్న,బోట్ల మధుచిన్నపెళ్ళి శీను ఉద్యమకారులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి సన్మార్గానికి భగవద్గీత

కంఠస్థ శ్లోకాల పోటీల్లో సింహాద్రి కి ప్రశంస

**మరిపెడడిసెంబర్04(ప్రజాజ్యోతి)** మానవాళి సన్మార్గంలో నడిచి సమాజ శ్రేయస్సు కోసం శ్రీ కృష్ణ పరమాత్మ అందజేసిన దివ్యమైన గ్రంథం ప్రతి ఒక్కరు పఠించి ఆచరించాలని ఇస్కాన్ నిర్వాహకులు శ్రీ జీవదాస్ అన్నారు. ఖమ్మం జిల్లాలో విద్యార్థులకు మంగళవారం విశ్వ హిందూ పరిషత్, ఇస్కాన్ సంయుక్తంగా నిర్వహించిన భగవద్గీత శ్లోకాల కంఠస్త పోటీల్లో మరిపెడబంగ్లాకు టీఎస్ మోడల్ స్కూల్ కు చెందిన దాసరోజు సింహాద్రి రామానుజ చారి భక్తి యోగం లోని 20శ్లోకాలు పఠనం చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఆయనకు ఈ సందర్భంగా ప్రశంస పత్రం,భగవద్గీత అందజేశారు.ప్రతి విద్యార్థి గీత చదివి రాత మార్చుకోవాలని తెలిపారు.



# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**వాజేడు, ప్రజాజ్యోతి:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా వాజేడు మండలంలోని కాసారం గ్రామంలోగల ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి(ఎంఈఓ) తేజావత్ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై అవగాహన పెంపొందించడానికి, వైకల్యాలున్న వ్యక్తుల గౌరవం, హక్కులు, శ్రేయస్సు కోసం మద్దతును సమీకరించడానికి డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహిస్తామని, రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక జీవితం లోని ప్రతి అంశంలో దివ్యాంగుల ఏకీకరణ మొదలుకొని వారు పొందగలిగే ప్రయోజనాలపై అవగాహన పెంచడానికి దివ్యాంగుల దినోత్సవాన్ని ఉత్సవంగా నిర్వహిస్తామని, దివ్యాంగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదని, దివ్యాంగ విద్యార్థులు క్రమం తప్పకుండా రోజు పాఠశాలకు హాజరుకావాలని, విద్యార్థులకు ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులందరికి తగిన ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాసరావు, రాంబాబు, ఐఈఆర్పి దుర్గానంద్, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు లక్ష్మి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిది

ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు సుధాకరాచారి



**తొర్రూరు, డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి )** మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన అమరవీరుడు శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ ప్రజలు మరువలేరని ఎస్టీయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి తెలిపారు. శ్రీకాంతాచారి 14వ వర్ధంతిని పురస్కరించుకొని హరిపిరాల ఉన్నత పాఠశాలలో మంగళవారం భోజన విరామ సమయంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకరాచారి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు తమ ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలు మరవద్దు అన్నారు.తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కాసోజు శ్రీకాంతాచారి ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.శ్రీకాంత్ చారి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు.ఈ సందర్భంగా శ్రీకాంతాచారిని స్మరిస్తూ ఆయనకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు,ఉపాధ్యాయులు ఎం.రవి, మధుకర్ రెడ్డి,రాజేశ్వర్, నారాయణ,కుమార్,సంపత్ కుమార్, శంకర్, రవీందర్, తస్లీమా సుల్తానా,మహేందర్, సంపత్, ఆంజనేయులు, రాజు,చంద్ర ప్రకాష్, నిమ్మల రవి, మౌనిక సతీష్, తదితరులు పాల్గొన్నారు.

### ఆనాడు సి.ఎం వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నేడు సీఎం వై. రేవంత్ రెడ్డి పరిపాలనలోనే సంతోషంగా ఉన్నారు ప్రజలు



**రాయపర్తి డిసెంబర్ 3 ప్రజా జ్యోతి.** ఆనాడు సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మళ్ళి ఈనాడు సీఎం రేవంత్ రెడ్డి హయాములో రైతులం తా సంతోషంగా ఉన్నాం అని జగన్నాథ్ పెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు హరిలాల్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మండలము లోని జగన్నాథ పల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే, యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ, పంట బోనస్, పంట కొనుగోలుతో గ్రామంలో మా రైతులందరికి పండగలా ఉందనీ అన్నారు. రుణమాఫీ, పంటకు బోనస్ డబ్బులు, పంట కొనుగోలు, సంక్రాతికి పంట పెట్టుబడి రైతు భరోసా, ఉచిత కరెంట్, ఇచ్చిన మాట నిలబెట్టు కున్న ప్రభుత్వం.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆర్థికఅభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. మంగళవారం అధ్యక్షతన రైతులు వరంగల్ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ , రైతులకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రైతన్నలకు సన్న వడ్లకు బోనస్, రుణమాఫీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపా రు. కార్యక్రమంలో మండల నాయకులు మద్దెల వెంకటేష్, గుగులోత్ వెంకన్న,పార్టీ ముఖ్య నాయకులు కందుకూరి కృష్ణ, బద్దం గంగలక్ష్మి, సి .ఏ .రామ్ చందర్, వెంకన్న, సుమన్, మహిళలు , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యవసరాలు పంపిణీ

జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్.



**రాయపర్తి,డిసెంబర్ 3,ప్రజాజ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన జలగం లక్షయ్య గత సంవత్సరం మరణించగా, వారి సంవత్సరికం సందర్భంగా ఈ కుటుంబనికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను ఎస్సార్. అర్ .ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బి.అర్.ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు గుడెల్లి వెంకటయ్య, బైరు యాకయ్య, గబ్బేట యాకయ్య, గాడిపెల్లి రాములు, చిర్ర బిక్షపతి, చిర్ర దర్గయ్య, గాడిపెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

**మహాముత్తారం,డిసెంబర్ 3. ప్రజాజ్యోతి** ఈనెల 7న కాటారంలో జరగబోయే దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభ కరపత్రాన్ని మండల అధ్యక్షులు భూతం మధుకర్ మంగళవారం మాదారం గ్రామంలో ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో జయశంకర్ జిల్లా సాధన సమితి సలహాదారు బొబ్బిలి వెంకయ్య పంతకాని వెంకట సమ్మయ్య పంతకాని లక్ష్మయ్య దాసరి జంగు అలియా వెంకటస్వామి భూపెల్లి మధునయ్య బొబ్బిలి శంకరమ్మ పంతకాని పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.



## లంచం ఇవ్వకండి.. మాకు సహకరించండి

### పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ఈనెల 3 నుండి 9 వరకు జరిగే అవినీతి నిరోధక వారోత్సవాలలో భాగంగా మంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ లంచం ఇవ్వకండి, మాకు సహకరించండి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ,



ప్రభుత్వేతర సంస్థల్లో అవినీతి రహిత సమాజం ఆవశ్యకతను ఆమె నొక్కిచెప్పారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కలలుగన్న బంగారు తెలంగాణకు అవినీతి రహిత సమాజం దారి చూపుతుందని ఉద్ఘాటించారు. ప్రజల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, చట్టవిరుద్ధమైన మార్గాల్లో పనిని పొందడానికి మధ్యవర్తులు అవినీతికి పాల్పడే అవకాశాన్ని అరికట్టాలని ఆమె అన్ని ర్యాంక్‌లు, అన్ని విభాగాల ప్రభుత్వ ఉద్యోగులను హెచ్చరించారు. తదుపరి కార్యక్రమంలో పాఠశాల, ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం, ర్యాలీలు నిర్వహించడం, దోషులకు శిక్ష పడిన అవినీతి కేసుల్లోని ఫిర్యాదుదారులు, సాక్షులను సన్మానించడం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ డిఎస్పి జగదీష్ చందర్, అధికారులు వెంకట్ రావు, రామారావు, పోలీసు ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## 2కె రన్ ను ప్రారంభించిన కలెక్టర్

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జి కళాశాల మైదానం నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన 2




కె రన్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ జండా ఊపి ప్రారంభించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారి త్యాగం వెలకట్టలేనిది

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, డిసెంబర్ 3, (ప్రజా జ్యోతి):
మలి విడత తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు కాసోజు శ్రీకాంతాచారి బలిధానం ఆత్మ త్యాగం వెల్లకట్టలేనిదని అన్నారు.. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ప్రత్యేక తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించి



మాట్లాడారు. శ్రీకాంత చారి బలిధానం రాష్ట్ర వ్యాపితంగా అగ్గి రగిలించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందని అన్నారు. భవిష్యత్ తరాలు శ్రీకాంతా చారి త్యాగాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,చింతకుంట్ల మనోజ్, ఉప్పుల నాగమల్లు, కొండగడుపుల వెంకటేష్,వెంకటేష్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండల వ్యాప్తంగా ప్రజాపాలన కళాయాత్ర

### ప్రజలను ఆలోచింపజేస్తున్న కళాకారుల పాటలు

తుంగతుర్తి, డిసెంబర్ 3,(ప్రజా జ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయడంలో భాగంగా జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, సమాచార పౌర సంబంధాల శాఖ



పర్యవేక్షణలో మంగళవారం మండల పరిధిలో బండరామారం, సూర్య నాయక్ తండ,మంచ తండ, గ్రామాలలో సాంస్కృతిక సారథి కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రూ.500 కు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు, రైతుకు రెండు లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్, స్వయం సహాయక సంఘాలకు నిధులు, గిరిజన శిక్షణ ఉపాధి, సన్న వడ్ల ధాన్యానికి రూ.500 బోనస్ ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా తెలియజేశారు.తుంగతుర్తి మండలం లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి మండి లక్ష్మి కృష్ణమూర్తి, గ్రామపంచాయతీ కార్యదర్శులు మహేందర్,వెంకటేశ్వర్లు,చైతన్య, సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు,గడ్డం ఉదయ్,వెన్నెల నాగరాజు,పాలకుర్తి శ్రీకాంత్,డప్పు శంకర్,పాక ఉపేందర్,మేడిపల్లి వేణు,మద్దిరాల మంజుల,సిరి పాంగి రాధ,మల్లెపాక శిరీష, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## 7న నల్లగొండకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల





నిమిత్తం ఈనెల 7 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్ల విషయమై జిల్లా అధికారులతో, కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాత్కాలిక సమాచారం మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి 7 వ తేదీన బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్, నల్గొండ మెడికల్ కళాశాల ప్రారంభం, స్కిల్ సెంటర్ తదితర వాటిని ప్రారంభించి అనంతరం నల్గొండలోని నాగార్జున కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇందుకుగాను ఆయా కార్యక్రమాల వద్ద ఇన్చార్జి అధికారులు ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా బహిరంగ సభ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆమె ఆదేశించారు. ఈ విషయమై ఆమె నీటిపారుదల శాఖ, వైటీపీఎస్, మున్సిపల్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు తదుపరి కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించడంతోపాటు, ఏర్పాట్లపై సూచనలను తీసుకొని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జి. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నీటి కష్టాలు

- నల్లగొండ జిజిహెచ్ లో నీటి సరఫరా బంద్
- సోమవారం నుండి మంగళవారం మధ్యాహ్నం వరకు నిలిచిపోయిన వైద్య సేవలు
- అవస్థలు పడ్డ రోగులు
- ఆసుపత్రిలోని బాత్రూం, టాయిలెట్లు అధ్వాన్నం
- నీటి సరఫరా చేసే బోర్ మోటార్ కాలిపోవడమే కారణం

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
నల్లగొండ జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ఆసుపత్రిలో సోమవారం మధ్యాహ్నం నుండి మంగళవారం మధ్యాహ్నం వరకు నీటి సరఫరా నిలిచిపోవడంతో వైద్య సేవలు నిలిచిపోయాయి. దీంతో రోగులు



ఇక్కట్లను ఎదుర్కొన్నారు. ఆసుపత్రిలో రెండు బోరు మోటర్లు ఉండగా ఇందులో ఒక బోరు మోటారు కాలిపోవడంతో నీటి సరఫరా ఆగిపోయింది. ఉన్న ఒక్క మోటార్ ద్వారా కొత్త భవనంలోకి మాత్రమే నీటి సరఫరా జరిగింది. పాత భవనంలోకి 24 గంటల పాటు నీటి సరఫరా నిలిచిపోవడంతో సిబ్బంది పలు శస్త్ర చికిత్సలను నిలిపివేశారు. కాన్పుల వార్డులోకి నీటి సరఫరా నిలిచిపోవడంతో డెలివరీ అయిన మహిళలు బాత్రూంలోకి వెళ్లలేక నానా ఇబ్బందులు పడ్డారు. నీటి సరఫరా లేకపోవడంతో సానిటేషన్ సిబ్బంది ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేయకపోవడంతో తీవ్ర దుర్గంధం తో రోగులు ఇబ్బంది పడ్డారు. నీటి సరఫరా లేక వైద్యం చేయడానికి ఇబ్బందులు ఎదురవడంతో పలువురు వైద్యులు మంగళవారం విధులకు హాజరు కాలేదు. నీటి కొరతతో జిజిహెచ్ లో వైద్య సేవలకు ఇబ్బందులు ఎదురయ్యాయని మీడియాలో ప్రచారం జరగడంతో అప్రమత్తమైన అధికారులు ఈ విషయం బయటికి పొక్కడంపై క్రింది స్థాయి సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం తరువాత ఆసుపత్రికి వచ్చిన ఆర్ ఎం ఓ వాస్తవ పరిస్థితులను గమనించి నీటి సరఫరాను పునరుద్ధరించే పనులను చేయించడంతో మంగళవారం మధ్యాహ్నం తరువాత ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రారంభమయ్యాయి.

### వైద్య సేవలకు ఇబ్బంది జరగలేదు...

**డాక్టర్ అరుణ కుమారి**

**(సూపరిండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నల్గొండ)**





నీటి కొరతతో వైద్య సేవలకు ఎలాంటి ఇబ్బంది జరగలేదని నల్లగొండ గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ అరుణకుమారి చెప్పారు. ఆసుపత్రిలో కరెంట్ పోల్ లో తలెత్తిన సమస్య వల్ల కొన్ని గంటలపాటు నీటి సరఫరా బంద్ అయిన విషయం వాస్తవమేనని అంగీకరించారు. మంగళవారం మధ్యాహ్నం వరకు సమస్యను పరిష్కరించాం. ప్రస్తుతం ఎలాంటి సమస్య లేదు. శస్త్ర చికిత్సలకు ఎక్కడ కూడా ఆటంకం కలగలేదు.

## పిల్లలు లేకున్నా నడుస్తున్న శిశు గృహ

### ప్రతి నెల మేనేజర్ జీతం,30.000

### గత,10నెలల నుండి,ప్రతి నెల బిల్డింగ్ అద్దె,17.000 చెల్లిస్తున్న వైనం

### దుర్వినియోగం అవుతున్న ప్రభుత్వ నిధులు పట్టించుకోని జిల్లా యంత్రాంగం

భువనగిరి,డిసెంబర్ 3(ప్రజాజ్యోతి)
పిల్లలు లేకున్నా నామ మాత్రం గా నడుస్తున్న శిశు గృహయాదాద్రి,భువనగిరి,జిల్లా భువనగిరి పట్టణం లోని, బంజారాహిల్స్,లో నెలకొల్పిన శిశు గృహ లొ చిన్న పిల్లలు,లేక నామ మాత్రంగా కొనసాగుతుంది.ఎటువంటి విధులు నిర్వహించకుండానే ప్రతి నెల,శిశు గృహ,మేనేజర్ నెలకు,అక్షరాలా 30.000జీతం తీసుకుంటున్న వైనం బిల్డింగ్ అద్దె నెలకు అక్షరాలా17.000, రూ,గత,10నెలల నుండి అద్దె చెల్లిస్తున్న, వైనం,ప్రభుత్వ నిధులు, దుర్వినియోగం అయినప్పటికీ పట్టించుకోని జిల్లా అధికారులు, మాతృత్వం ఒక,వరం,దత్తత మరో మార్గమని,శిశు గృహను ప్రభుత్వం,జిల్లా మహిళా, శిశు, వికలాంగుల,వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసింది.యాదాద్రి భువనగిరి జిల్లాకు,శిశు గృహ మంజూరు కావడంతో,జీరో నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు తల్లిదండ్రులు లేనివారు,ఉన్న సాకలేని,వారు శిశు గృహకు చిన్న పిల్లలను అప్పగిస్తారు. వారు అన్ని పరిశీలించి,శిశు గృహాలలో చేర్చుకొని వారికి,వైద్య, సదుపాయంతో పాటు పోషణ అందిస్తారు.కానీ యాదాద్రి భువనగిరి జిల్లా లొ ఏర్పాటైన శిశు గృహ నామ మాత్రంగానే మిగిలిపోయింది.

శిశు గృహాలు,మూడు రకాల పిల్లలను తీసుకుంటారు. ఒకటి,ఇద్దరు తల్లిదండ్రులు లేని,పిల్లలను,శిశు గృహ లొ చేర్చుకుంటారు.రెండు దొరికిన పిల్లలను,మరియు 3,పిల్లలను సాగలేక తల్లి దండ్రులు వదిలేసిన పిల్లలను శిశు గృహలొ చేర్చుకుంటారు

### సిబ్బంది లేక శిశు గృహ కు వచ్చిన పిల్లలను హైదరాబాద్ శిశు గృహ కు తరలిస్తున్న వైనం

ముఖ్యంగా శిశు గృహ లొ ఆయాలు, వైద్య సిబ్బంది లేకపోవడంతో హైదరాబాద్ శిశు విహార్ కుతరలిస్తున్నారు. ముఖ్యంగా శిశు గృహాలు ఆయాలు లేకపోవడం, పిల్లలను చూసుకోవడానికి నర్సు,తాత్కాలిక డాక్టర్ లేకపోవడంతో హైదరాబాద్ కు తరలిస్తున్నారు.అలా తరలించడం వల్ల ప్రభుత్వ నిధులు మేనేజర్ జీతం, బిల్డింగ్,అద్దె వృధాగా పోతున్నాయని,కావున ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం కళ్ళు తెరిచి,శిశు గృహపై దృష్టి సారించి శిశు గృహ సక్రమంగా నడిచేటట్టు చేయాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## పండ్ల వ్యాపారస్తులు ఐక్యంగా ఉండాలి

### పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలి

### పండ్ల వ్యాపారస్తుల ఆర్థికభివృద్ధికి చేయుత

కోదాడ టౌన్, డిసెంబర్ 3( ప్రజా జ్యోతి)
పండ్ల వ్యాపారస్తులు అందరూ ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ బషీర్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని వారి కార్యాలయంలో సంఘఅధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ షమీఉల్లా తో కలిసి సంఘ నిధి నుండి పది మంది సభ్యులకు వడ్డీ లేని రుణాలను అందజేసి మాట్లాడారు. పండ్ల





వ్యాపారస్తులు అధిక వడ్డీలకు తీసుకొని ఆర్థికంగా నష్టపోకుండా సంఘం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి మరింత మందికి అవకాశం కల్పించే విధంగా సంఘ సభ్యులు అందరూ సహకరించి సంఘ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ షమీఉల్లా, సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, జానీ, జిలాని, సలీమా, లాల్ బాబు, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి వర్ధంతి

కోదాడ టౌన్ ,డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):
కోదాడ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని రాష్ట్ర నాయకులు డాక్టర్ బ్రహ్మం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బాయ్స్ హై స్కూల్



ఎదురుగావిశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు, అన్ని పార్టీల నాయకులు, బీసీ నాయకులు,పట్టణ ప్రముఖులతో కలిసి శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకాంతాచారి తన ప్రాణ త్యాగం చేశారని తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా తన పేరు నిలిచిపోతుందన్నారు.నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొనివారు చూపిన బాటలో నడవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఎర్నేని బాబు, పారా సీతయ్య,రాష్ట్ర నాయకులు డాక్టర్ బ్రహ్మం, ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ, రేవూరి వెంకటాచారి, పాలూరి సత్యనారాయణ, పంది తిరపయ్య, బాగ్దాద్,అనిల్,చెన్నమల్లు నరసింహాచారి, సత్యనారాయణ, తిరుపతి చారి, నరసింహ చారి, బాణాల శ్రీనివాస చారి, బస్వోజు పుల్లయ్య చారి,భ్రమరాచారి,విద్యాచారి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి వర్ధంతి

### శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయం

కోదాడ టౌన్ ,డిసెంబర్ 3( ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట ఏర్పాటుకు శ్రీకాంతాచారి చేసిన ప్రాణ త్యాగం తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని సీనియర్ నాయకులు





పైడిమరి సత్తిబాబు, పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ లు అన్నారు. మంగళవారం శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలో ప్రధాన రహదారిపై ఉన్న శ్రీకాంతాచారి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం శ్రీకాంతాచారి ప్రాణత్యాగం, కేసీఆర్ దీక్ష, తెలంగాణ వాదుల పోరాటాలు ఏకం కావడం వలనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయింది అన్నారు. శ్రీకాంతా చారి పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ పయిడిమర్రి సత్యబాబు, కౌన్సిలర్లు మామిడి రామారావు, మేదర లలిత, మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, ఎం.డి.ఇమ్రాన్ ఖాన్, కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్,చింతల లింగయ్య, షేక్ ఖాజా, 26వ వార్డు ఇంఛార్జ్ మహ్మద్ షాకీర్, షేక్ అబ్బుబకర్, షేక్ ఆరిఫ్, జానీఆర్ట్స్, గొర్రె రాజేష్, గంధం శ్రీను, నరమనేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## భవిత సెంటర్లో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**రెంజల్, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గల భవిత సెంటర్లో మరియు జడ్పిహెచ్ఎస్ రెంజల్ దివ్యాంగుల చిన్నారులతో కలిసి ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నీలా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఈ.శంకర్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్,ముత్తేమ్మ, జడ్పీహెచ్ఎస్ ఇన్చార్జి హెచ్ఎం భూమయ్యప్ప, శ్రీనివాస్ రెడ్డి, తాహిర్, రవి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఎస్ | 8712686112 |
| ఎమ్‌టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్బి కంట్రోల్ అండ్ఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

***ఎమ్మెల్యే, కలెక్టర్**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :నిజామాబాద్, డిసెంబర్ 03 :** బోధన్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మంగళవారం స్థానిక శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. బోదన్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 15 లక్షలతో నిర్మించిన అదనపు గదులను ప్రారంభించారు. రూ. 66 లక్షలతో చేపట్టనున్న బోదన్ మండల ప్రజా పరిషత్ నూతన భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సముదాయం కోసం బెల్లాల్ సమీపంలోని మధుమలంచా డిగ్రీ కళాశాల వద్ద స్థలాన్ని పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. బోధన్ లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డీసీహెచ్ఎస్ శ్రీనివాస్ ప్రసాద్, ఇతర వైద్యాధికారులతో సమావేశమై, వైద్యుల ఖాళీలు, మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు. ఖాళీగా ఉన్న డాక్టర్లు, స్టాఫ్ నర్సుల పోస్టులను వెంటనే భర్తీ అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులలో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యా, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే అన్ని విద్యా సంస్థలు ఒకే ప్రాంగణంలో ఉండేలా బెల్లాల్ మధుమలంచ డిగ్రీ కళాశాల వద్ద సుమారు 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కం హాస్టల్స్ భవన సముదాయం నిర్మించాలని సంకల్పించామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నర్సింగ్ కాలేజీని మంజూరు చేయించామని, జిల్లా ఆసుపత్రిలో నూతన గదులు నిర్మించామని అన్నారు. ప్రజలకు సేవలు అందించే అధికారులకు కూడా సౌకర్యాలు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో బోధన్ ఎంపీడీఓ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. శిథిలావస్థకు చేరిన బోధన్ మున్సిపల్ కార్యాలయ భవనం స్థానంలో త్వరలోనే రూ. 4 కోట్ల వ్యయంతో నూతన భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వివరించారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తోందని అన్నారు. రైతులకు 21వేల కోట్ల రూపాయల పంట రుణాలు మాఫీ చేశామని, వరి పంటకు మద్దతు ధరతో పాటు సన్నాలకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు. రైతులు సన్నరకం ధాన్యం సాగుకు చొరవ చూపాలని కోరారు.ఎమ్మెల్యే వెంట బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ పద్మావతి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సంధ్య తదితరులు ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మరమ్మత్తులు చేసి వెంటనే పంపిణీ చేయాలి



**రాజీవ్ గృహకల్పలో సౌకర్యాలు పెంచాలి సిపిఎం డిమాండ్.**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల డబల్ బెడ్ రూమ్ ఇండ్లను, రాజీవ్ గృహకల్ప సముదాయాలను పరిశీలించిన అనంతరం అక్కడ నెలకొన్న సమస్యల పైన అదనపు జిల్లా కలెక్టర్ గారికి ఈరోజు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ. గత ఐదు సంవత్సరాల క్రితం నాగారంలో పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో తలుపులు, కిటికీలు, దర్వాజాలు, కరెంటు ఏర్లు పూర్తిగా దొంగలించిపోయి ఫ్లోరింగు, గోడలు ధ్వంసం చేయడం జరిగిందని, కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వం వాటిని పేదలకు పంచడానికి మనసు అంగీకరించకపోవడంతో తిరిగి వాటిని పునరుద్ధరించడానికి లక్షల రూపాయలు ఖర్చు చేసే పరిస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ పక్కన మరియు అంకాపూర్, రుద్రూర్, బోధన్ తదితర ప్రాంతాల్లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 70% పైగా పూర్తయినప్పటికీ గత రెండు సంవత్సరాలుగా తగినన్ని నిధులు కేటాయించక పోవడంతో అర్ధాంతరంగా విలిచిపోయి పేకాటరాయులకు, తాగుబోతులకు, వ్యభిచారులకు అడ్డాలుగా మారాయని ప్రభుత్వం సరైన నిఘా లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా నిర్మించటం వలన అవి కూడా శిథిలావస్థకు చేరాయని ఆయన అన్నారు.

గతంలో అధికారంలో ఉన్నప్పుడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల్లో పంపిణీ చేసిన రాజీవ్ గృహకల్ప సముదాయాలు సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో వాటిని కేటాయించిన లబ్ధిదారులు నివాసం లేకపోవడంతో అవి కొంతమంది అనరోలు వాటిని ఆక్రమించుకోవడంతో పాటు అనేకం శిథిలావస్థకు చేర్యాయని వాటి పునరుద్ధరణకు కావలసిన సౌకర్యాలను పెంచటానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని నివాసయోగ్యంగా మార్చి అర్హులైన వారికి పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల అసాంఘిక కార్యక్రమాలకు ఉపయోగపడతాయి తప్ప ప్రజలు వాటిని వినియోగించే పరిస్థితి ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, లో కమిటీ సభ్యులు విగ్నేష్, మరియు పార్టీ కార్యకర్తలు కటారి రాములు, శ్రీనివాస్, పద్మ, దినేష్, సుచిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5 న రాష్ట్ర ప్రోహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు కామారెడ్డి జిల్లా పర్యటన

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి);**ఈ నెల 5 న రాష్ట్ర ప్రోహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు జిల్లా పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్ తో కలిసి మంత్రి పర్యటన ఏర్పాట్లు, ధాన్యం సేకరణ, సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ ఎంట్రీ లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 5 వ తేదీన జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ లో యంగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ శంకుస్థాపన, మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం, లింగంపేట్ నాగన్న బావి, కామారెడ్డి మున్సిపల్ లో త్రాగునీటి వసతుల కల్పన, తదితర కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని తెలిపారు. పలు కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి ట్యాబ్ ఎంట్రీలు త్వరితగతిన చేయాలని, రైతులకు వెంటది వెంట చెల్లింపులు జరిగేలా త్వరితగతిన పూర్తి చేయాలని పౌర సరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలనీ అన్నారు. ఇప్పటివరకు 83 శాతం ఆన్లైన్ నమోదు జరిగిందని, మిగతా నమోదు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్, సహాయ పౌర సరఫ రాల అధికారి నరసింహారావు, సి. పి. ఒ. రాజారాం, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, మున్సిపల్ డిప్యూటీ ఈ ఈ వేణు గోపాల్, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పనిచేస్తుంది, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):** దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని దివ్యాంగుల, కోసం 48, 446 ధ్రువీకరణ పత్రాలను అందజేశామని, వివిధ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో సుమారు 18 వేల మందికి ప్రతీ నెల 7.26 కోట్ల రూపాయల ఫించన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సకలాంగులు వికలాంగులను పెళ్లి చేసుకుంటే ఒక లక్ష రూపాయలు ఇన్సెంటివ్ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. 14 మందికి స్కూటర్లు, 8 మందికి వీల్ చైర్స్ అందించామని అన్నారు. ఎలిన్కో క్యాంపు లను నిర్వహించుటకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద పనులు కల్పించుటలో రాష్ట్రంలోనే నాలుగవ స్థానంలో నిలచామని తెలిపారు. 64 వేల లేబర్ ను జనరేట్ చేశామని, 2661 వేజ్ సీకర్స్ కు పనులు కల్పించామని తెలిపారు. సదరం క్యాంపు స్లాట్ లను 650 కి పెంచామని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ, సంస్థ దివ్యాంగులకు అండగా నిలుస్తుందని, ప్రభుత్వం దివ్యాంగులకు కావలసిన అవసరాలను సమకూరుస్తున్నదని తెలిపారు. దివ్యాంగులు మరొకరికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయం మేరకు పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద సులువు పనులు కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు ఉపాధి హామీ పథకం కింద పనులు రిజిస్ట్రేషన్ కల్పించుటలో రాష్ట్రంలో నాలుగవ స్థానం, 64 వేల పనులు కల్పించి రాష్ట్రంలో ఐదవ స్థానంలో నిలిచామని తెలిపారు. దివ్యాంగుల సంఘం నాయకులు మాట్లాడుతూ, బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, అంత్యోదయ కార్డులు అందించాలని, రెండు పడక గదులు ఇళ్ళు మంజూరు చేయాలనీ కోరారు. అనంతరం దివ్యాంగులకు నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఉపాధి హామీ పథకం కూలీలను, సిబ్బందిని శాలువా, బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా సంక్షేమ అధికారి చందర్ నాయక్, దివ్యాంగుల యూనియన్ నాయకులు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):** ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహిస్తున్న రంగోలి, మెగా వైద్యశిబిరం ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. మంగళవారం కామారెడ్డి పురపాలక సంఘం కార్యాలయంలో మహిళలకు నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, మున్సిపల్ కమీషనర్ శ్రీహరి, డిప్యూటీ ఈఈ వేణు గోపాల్, కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి జిల్లాలో రూ. 3.51 కోట్ల గంజాయి, అల్ప్రోజోలం కాల్చివేత



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లాలో 501 లక్ష లా గంజాయి, ఆల్ఫోజాలం ను కామారెడ్డి ఆప్కారి శాఖ అధికారులు మంగళవారం కాల్చివేశారు.కామారెడ్డి జిల్లాలో 36 కేసుల్లో పట్టుకున్న రూ. 3.51 కోట్ల విలువ చేసే గంజాయి, అల్ప్రోజోలంను కాల్చివేశారు. నిజామాబాద్ జి ల్లా జక్రాన్‌పల్లి, పెద్దాక్కల్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ అమోదం పొందిన శ్రీమెడికేర్ సర్వీస్‌లో గంజాయిని దగ్ధం చేశారు.కామారెడ్డి జిల్లాలోని ఐదు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని 36 కేసుల్లో పట్టుబ డిన 783.36కిలోల గంజాయి, 16.625 కిలోల అల్ప్రోజోలం, 2.15 కేజీల డ్రై జి ఫామ్ , 0.852 గంజాయి మొక్కలను కాల్చివేశారు.నిజామాబాద్ జి ల్లా డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి డిస్పోజల్ అధికారిగా ఇచ్చిన అదేశాల మేరకు కామారెడ్డి ఎక్సైజ్ సూపరిండెంట్ హన్మంతరావు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు గంజాయిని కాల్చివేశారు. ఈ కార్యక్రమంలో ఆప్కారి శాఖ అధికారులు పాల్గొన్నారు.గంజాయిని డిస్పోజల్ చేసిన ఎక్సైజ్ అధికారులను ఎక్సైజ్,ఎన్ ఫోర్స్‌మెంట్ డెరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.



## 5న నిజామాబాద్‌కు బీసీ డెడికేటెడ్ కమిషన్ రాక

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో నిజామాబాద్, డిసెంబర్ 03 :** తెలంగాణాలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమయిన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన బీ.సీ కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజల నుండి అభిప్రాయ సేకరణ, అభ్యర్ధనలు, సలహాలు, ఆక్షేపణలను స్వీకరించడానికి బీ.సీ డెడికేటెడ్ కమిషన్ ఈ నెల 5న నిజామాబాద్ కు విచ్చేయనుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. గురువారం ఉదయం. 11.30 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము (కలెక్టరేట్)లో బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఐఏఎస్, సెక్రటరీ బి.సైదులు, ఐ.ఎఫ్.ఎస్, ప్రజాభిప్రాయ సేకరణ జరపనున్నారని తెలిపారు. ఉమ్మడి (నిజామాబాద్ & కామారెడ్డి) జిల్లాలోని ఆయా కులాల స్థితిగతులపై డెడికేటెడ్ కమిషన్ కు వివిధ సంఘాల వారు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చని సూచించారు. అభిప్రాయాలు తెలియజేసే వారు తమ వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, ఆధారాలను సాక్షాలను వారి అభ్యర్థనలతో సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

## మహాధర్నాను బీసీలు విజయవంతం చేయాలి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ లో మహాధర్నా చేపడుతున్నట్లు జిల్లా అధ్యక్షుడు నారాగౌడ్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో బీసీలకు జనాభా ప్రకారం వాటా ఇవ్వాలని, దేశవ్యాప్త బీసీ కుల గణన సాధన కోసం మహాధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహాధర్నాలో బీసీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు నరసింహులు గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ యూత్ అధ్యక్షుడు రాజు గౌడ్, కార్యదర్శి కపిల్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 317 స్థానికత ఆధారంగా బదిలీలు చేపట్టాలి

**పీఆర్టీయూ(తెలంగాణ) జిల్లా అధ్యక్షుడు కృపాల్ సింగ్**




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా జీవో 317 స్థానికత ప్రకారం బదిలీలు చేపట్టాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు కృపాల్సింగ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్లోని రంగారెడ్డి జిల్లా పరిషత్ హాల్లో నిర్వహించిన పీఆర్టీయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందే గెజిటెడ్ హెచ్ఎం ప్రమోషన్లను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ను ప్రకటించాలని, డీఎస్సీ 2008 ఉపాధ్యాయులకు నియామకాలు చేపట్టాలన్నారు. సమగ్ర శిక్ష అభియాన్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ మినీమం టైం స్కేల్ ఇప్పించాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, నాయకులు బుచ్చన్న, నాగేశ్వర్రావు పాల్గొన్నారు.

## వరి గోస

**దోమకొండ, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):**ఆరుకాలం కష్టించి పండించిన పంట సోమవారం రాత్రి కురిసిన వర్షానికి, నీటీపాలైంది. రైతుల వరి గోస వర్ణనాతీతం. మైచర్ 17 శాతం రావాలని నిర్వాహకులు రైతులకు సూచిస్తే, మాయిచ్చర్ వచ్చిన వడను, కుప్పగా వేయడానికి రైతులు చేస్తుండగానే వర్షం పడడంతో రైతు వరి గోస, హరి గోసగా మారింది.



## విత్తన షాపులపై ఆకస్మిక తనిఖీ



**మర్కూక్ డిసెంబర్ 03(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి, రాధిక మర్కుక్ మండలంలోని గణేశపల్లి , వర్ధరాజ్పూర్ గ్రామంలోని విత్తన షాప్ లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పరిక్షలు నిర్వహించారు.విత్తన డీలర్లు అందరూ స్టాక్, ధరల పట్టిక బోర్డులను రైతులకు కనపడేవిధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యాపారులు విత్తనాల బిల్లులు, ఇన్వాయిస్‌లను తనిఖీ సమయంలో అధికారులకు చూపాలన్నారు. విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు బిల్లులను తీసుకుని పంట కాలం పూర్తయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. నిబంధనలు పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. సిద్దిపేట సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

**సిద్దిపేట డీఈఓ శ్రీనివాస్ రెడ్డి**



**చేర్యాల ప్రజాజ్యోతి :** విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని సిద్దిపేట డీఈవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని భవిత సెంటర్ లో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన వికలాంగులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికలాంగులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా జీవించాలని అన్నారు. అనంతరం చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల మోడల్ స్కూల్, చేర్యాలలోని కస్తూర్బ గాంధీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పలు రకాల సూచనలు చేశారు. ఆయన వెంట చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య, సిబ్బంది ఉన్నారు.

## లొద్ద కులాన్ని బీసీలుగా గుర్తించాలి...

**ఆర్డీవోకు వినతి పత్రం అందించిన లొద్ద కుల సంఘం**



**సిర్గాపూర్ డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్, సిర్గాపూర్ లొద్ద కులాన్ని బీసీలుగా గుర్తించాలని ఆర్డీవోకు మంగళవారం వినతి పత్రం అందించారు. లొద్ద కులం గురించి డివిజన్ ఆర్డీఓ, తహసీల్దార్ ఉమాశంకర్ సిర్గాపూర్ మండలంలో ఎంక్వైరీ చేయడం జరిగింది. అందులో భాగంగా లొద్ద హన్మంతు మాట్లాడుతూ...లొద్ద కులమనేది ఒకప్పుడు ముదిరాజ్ కులంగా ఉండేది కానీ వాళ్ళు ముదిరాజ్ కులానికి సంబంధించి సంబంధాలు గాని రక్తసంబంధాలు గాని ఉండేవి కావు ఆంథమాత్రాన లొద్ద కులాన్ని బీసీలుగా గుర్తించకుండా లొద్ద కులాన్ని అన్యాయం చేస్తున్నారు. కాబట్టి లొద్ద కులాన్ని న్యాయం చేసి బీసీలుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో లొద్ద కులానికి సంబంధించిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మహేష్, హన్మాండ్లు, హన్మంతు, వెంకటేశం, సంగమేశ్వర్, రవి, అశోక్, సాయిలు, నాగమయ్యా, రాజయ్యా, శేఖర్, లొద్ద కుల పెద్దలు తదితరులు ఉన్నారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా సమావేశం విజయవంతం చేయండి

*** రాష్ట్ర గౌడజన హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గ గౌడ్**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్3** తెలంగాణ రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా గౌడ సంఘం సర్వ సభ్యులు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్ తెలిపారు మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ ఈనెల 6 వ తేదీ శుక్రవారం నాడు మధ్యాహ్నం 12 గంట లకు కౌడిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ స మావేశం కు గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యె లుకట్టే విజయ్ కుమార్ గౌడ్, ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని సం ఘం బలోపేతం తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరు గుతుందని మెదక్ జిల్లాలోని గౌడ సంఘం మిత్రులు పెద్దలు జిల్లా కమిటీ సభ్యులు అందరూ హాజరై పెద్ద ఎత్తున సమావేశాన్ని విజయ వంతం చేయాలని దుర్గా గౌడ్ కోరారు.

# సివిల్స్‌లో అలిండియా మొదటి ర్యాంకర్ దివ్యంగురాలే

- * జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- * ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు న్యాయ సేవా సహాయ సహకారాలు అందిస్తాం
- * సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్
- * ఆత్మస్థైర్యంతో వికలాంగులు అన్ని రంగాల్లో ముందుండాలి అడిషనల్ ఎస్పీ మహేందర్
- * ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు
- * జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి)** దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం, జిల్లా కేంద్రంలోని మెదక్ స్టేడియంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ మహేందర్, జిల్లా సివిల్ కోర్టు జడ్జి జితేందర్, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,డి డబ్ల్యూ స్వరూప, డిపిఆర్ఓ రామ చంద్ర రాజు తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరూ కలిసి మెలిసి ఉంటూ వైకల్యాన్ని పారద్రోలాలి అనే థీమ్ తో ఈ 2024 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.దివ్యాంగులుగా పుట్టడం లోపం కాదు.. అదృష్టం అని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం వైకల్య లక్షణాలు 5 నుంచి 21 కి పెంపు చేసినట్లు వివరించారు. ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ప్రత్యేక సీట్ సౌకర్యం కల్పించడంతోపాటు, మెదక్, నర్సాపూర్ బస్టాండ్లలో వారికి ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేసేందుకు దివ్యాంగులందరికీ అందరికీ తెలిసేలా నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేసేలా సంబంధిత ఆర్టీసీ డిఎం తో సంప్రదించి చర్యలు చేపడతామని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ నందు G-32 ఆఫీసులో దివ్యాంగులకు వయోవృద్ధులకు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు ఎవరూ ఇబ్బంది పడకుండా వీరికి ప్రత్యేక వీల్ చైర్ తోపాటు ప్రత్యేక రాంపులు ఏర్పాటు చేసి వారు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సర్వే జిల్లాలో కొన సాగుతుందని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో వారికున్న రిజర్వేషన్ ప్రకారం ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. అలాగే జిల్లాలో అన్ని మండలాల్లో ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయాల్లో వికలాంగుల సౌకర్యాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి స్వరూపను ఆదేశించారు. దివ్యాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం 5 వైకల్యాల నుంచి

**21 వైకల్య లక్షణాలకు పెరిగాయాన్నారు**

దీంతో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .చెప్పేదే చేయాలి చేసేదే ఆచరించాలి అనే నినాదంతో మనం చనిపోయిన కూడా మన అవయవాలు దానం చేయడం వల్ల వేరొకరికి ప్రాణం నిలబడుతుందంటే అవయవ దానంపై ముందుండాలన్నారు. జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా సహకార సంస్థ దివ్యాంగులకు సమాన న్యాయం సమాన అవకాశాలు కల్పించేలా వారికున్న చట్టాలకతీతంగా దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.

అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ ఆత్మ విశ్వాసంతో దివ్యాంగులు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం వైకల్యం అనే పదాన్ని దివ్యాంగులుగా మార్చిందని, దివ్యాంగులందరూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని, చెప్పారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ పనిదినాల్లో పనిచేసిన దివ్యాంగులైన కూలీలకు ప్రశంసాపత్రాలతో కండువాతో సత్కరించారు. అలాగే రాష్ట్ర, జిల్లాస్థాయిలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా, ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. దివ్యాంగులను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఉత్తమ సేవలు అందిస్తున్న పంచాయతీ సెక్రటరీలకు ప్రశంసా పత్రాల అందించారు.మెదక్ మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు ముఖ్య అతిథులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి దేవయ్య, ఉపాధ్యక్షులు నజీర్ హుస్సేన్, నర్సాపూర్ దివ్యాంగుల యూనియన్ ఇంచార్జ్ శ్రీకాంత్ సంబంధిత దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉద్యోగులు, అంగన్వాడి టీచర్స్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వడ్డీ లేని రుణాలతో

*** మహిళలు చిరు వ్యాపారాలలో వ్యాపార వేత్తలుగా ఎదగాలి**



**జహీరాబాద్, డిసెంబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణం శాంతినగర్ లోని సఖి స్లం సమైక్య విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ పి.రాములు నేత సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా పొదుపు సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న పావుల వడ్డీ రుణాలతో సమిష్టిగా వ్యాపారాలను ప్రారంభించి భవిష్యత్తులో పెద్ద పెద్ద వ్యాపారవేత్తలుగా తయారు కావాలని అదేవిధంగా జహీరాబాద్ పట్టణాన్ని దేశంలోనే ఆర్థిక అభివృద్ధి పట్టణంగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని పొదుపు సంఘాలలో ఉన్న మహిళలందరూ ఆర్థికంగా పుంజుకోవాలని దీనితోపాటు వివిధ రంగాలలో అగ్రగాములుగా నిలవా లని తమ కుటుంబంలో పిల్లలకు చక్కటి చదువులు చదివించి వారి భవిష్యత్తు ఎదుగుదలకు కృషి చేయాలని ఖాళీ సమయాలలో మహిళలు ఇరుగు పొరుగు వారితో అనవసరపు సమావేశాలు పెట్టుకో కుండా తమ పరిసర ప్రాంతాలలోని ఖాళీ స్థలాలలో పూల మొక్కలు పళ్ళ మొక్కలు తీగ కురలు కాయకూరలు ఆకుకూరలు ఇలాంటివి పెంచుకోవాలని ఇలాంటి పేరటి మొక్కలతో మనకు తెలియ కుండానే ఆర్థిక పరిస్థితి మెరుగుపడి కొద్ది మేరకు ఖర్చు తగ్గుతుందని అదేవిధంగా ఖాళీ సమయా లలో చదువుకున్న ఒక మహిళ చదువురాని ఇంకొక మహిళకు చదువు నేర్పి పూర్తిస్థాయి అక్షరాస్యతను సాధించుటకు కృషి చేయాలని మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు అనిత సఖి స్లం సమైక్య ఆర్పి మాధవి సఖిస్లం సమైక్య నూతన అధ్యక్షురాలు వహీదా బేగం కార్యవర్గ సభ్యులు అఫ్రోజ్ రాయిపల్లి సుష్మ శ్రావణి బాగిల్ కేర్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న లెప్రసి, పోలియో డబ్బులు చెల్లిస్తేనే సర్వే చేస్తాం



* సీఐటీయూ ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫీస్ ముందు బైఠాయించి ఆషా వర్కర్ల్ ధర్నా, అధికారులతో వాగ్వాదం

**జహీరాబాద్, డిసెంబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )** అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న ఆశ వర్కర్లతో రోజు వారి పని కాకుండా అదనంగా అనేక రకాల పనులు చేయిస్తున్న ప్రభుత్వం లెప్రసి సర్వే కూడా ఎలాంటి పారితోషికాలు లేకుండా చేయా లని ఒత్తిడి తేవడం సరైనది కాదని తక్షణమే గత సంవత్సరం నిర్వహించిన సర్వే సంబంధించిన డబ్బులు ( పారితోషికాలు ) కూడా ఇప్పటి వరకు చెల్లించలేదని తక్షణమే గత సంవత్సరం చేసిన వాటి డబ్బులను ఇచాకే సర్వే చేస్తామని అప్పటి వరకు సర్వేలు చేసేది లేదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు. మంగళవారం లెప్రసి, పోలియో సర్వేకు సంబంధించిన పెండింగ్ పారితోషి కాలు ఇవ్వాలనీ, ప్రస్తుతం సర్వే చేయబో మని, సర్వే కోసం ఒత్తిడి చేయరాదని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫీస్ ముందు బైఠాయించి ధర్నా చేయడంతో పాటు సీ హెచ్ ఓ రవి, ఇతర అధికారులతో వాగ్వాదం చేయడం జరిగింది. అనంతరం సీ హెచ్ ఓ రవి, కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ గత సర్వే డబ్బులు చెల్లించకుండా మళ్ళీ అదే రకమైన పనులు చేయించడం సరైనది కాదని, సర్వే చేయాలని ఒత్తిడి తీసుకు రాకూడదని, సర్వేకు సంబంధించిన డబ్బులు వచ్చే వరకు సర్వే చేసేది లేదని అన్నారు. ఆషా వర్కర్స్ పై ఒత్తిడి చేయ రాదని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆషాల పట్ల చిన్న చూపు చూస్తూ పని ఒత్తిడి తేవడం సరైనది కాదని, ప్రభుత్వం పెండింగ్ డబ్బులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జహీరాబాద్ క్లస్టర్ అధ్యక్ష కార్యదర్శి శశికళ, శశిరేఖ ఉపాధ్యక్షులు నందమ్మ, నాయకులు లక్ష్మి, శ్యామల, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ (ప్రజాజ్యోతి )** సీఎం కప్ పోటీల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పిలుపునిచ్చారు. మెదక్ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా మంగళవారం నిర్వహించిన 02 కే రన్‌లో క్రీడాకారులు, వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాభిమానులతో ఉత్సాహవంతంగా కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా డిసెంబరు మూడవరోజు మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ ను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన 2కె రన్ ను అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఈనెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఆయా కమిటీల ఆధ్వర్యంలో వివిధ క్రీడా అంశాల్లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, తెలిపారు.మెదక్ జిల్లా నుండి ఈ పోటీల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.మెదక్ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయితోపాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు.మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రాధాన్యత కల్పిస్తుందని మహిళలకు ఉచిత బస్సు అతిపెద్ద విజయం అని, ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ ,రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇవన్నీ ప్రజలకు అందిస్తూ రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మెదక్ జిల్లాలో ఇంత ఘనంగా నిర్వహించడానికి జిల్లా పాలనాధికారులు తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు.2కె రన్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రచార నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, మెదక్ పట్టణ క్రీడాకారులు, క్రీడాభిమానులు ,వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలి

**-ఎస్జిటి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరివేద మహిపాల్ రెడ్డి**

**జగదేవపూర్, డిసెంబర్03(ప్రజాజ్యోతి)** ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని ఎస్జిటి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరివేద మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. జగదేవ్ మండలం దౌలాపూర్ గ్రామంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయులందరికీ ఓటు హక్కు కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక గది, ఒక ఉపాధ్యాయుడు ప్రతి పాఠశాలకు ప్రధానోపాధ్యాయులను నియమించాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కుల గణన లో పాల్గొన్న ఉపాధ్యాయులకు గౌరవప్రదమైన పారితోషకంతో పాటు, సెలవు రోజుల్లో పనిచేస్తే సిసిఎల్ఎస్ ను మంజూరు చేయాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్లు ఎస్ జి టి ల మధ్య వేతన అంతరాన్ని తగ్గించాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల మంజూరు ఉత్తగులను వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ టై బెల్టు షూ తో పాటు రెండు జతల యూనిఫార్మ్స్ తో పాటు, స్పోర్ట్స్ యూనిఫార్మ్స్ కూడా పంపిణీ చేయాలని మహిపాల్ రెడ్డి కోరారు ఈ విలేకరుల సమావేశంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేని మధుసూదన్ రావు, రాష్ట్ర గౌరవ సలహాదారు పద్మా రెడ్డి ఎస్జీటీ యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీరాం శ్రీనివాస్ శ్రీధర్ రెడ్డి నాయకులు శ్రీనివాస్ మల్లికార్జున్ మొయినుద్దీన్ ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## సింహగర్జన విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

*** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ ర్యాకం శ్రీరాములు**

**రాయపోల్ డిసెంబర్ 3 ప్రజాజ్యోతి:** సికింద్రాబాద్ లో ఆదివారం జరిగిన చలో హైదరాబాద్ మాలల సింహగర్జన బహిరంగ సభకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన మాల ఆత్మీయ బంధువులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సిద్దిపేట జిల్లా కన్వీనర్ ర్యాకం శ్రీరాములు అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని, అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. వర్గీకరణ జరిగితే పార్లమెంటరీ విధానంలో జరగాలన్నారు. సుప్రీంకోర్టు కూడా రాజ్యాంగానికి లోబడే పనిచేయాలి తప్ప రాజ్యాంగానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చే అ ధికారం లేదన్నారు. గతంలోనే 2004 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు వర్గీకరణ అమలు చేస్తే అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు కొట్టు వేసింది. ఇప్పుడు వచ్చిన తీర్పు సుప్రీంకోర్టు తీర్పు కాదని మందకృష్ణ మాదిగ, నరేంద్ర మోడి తీర్పు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు చేపట్టిన సింహగర్జన భారీ బహిరంగ సభకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేసిన మాల సోదరులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇదే చైతన్యం, ఐక్యమత్యం వర్గీకరణ రద్దయ్యేంత వరకు కొనసాగించాలని, రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు భవిష్యత్ ఉద్యమాన్ని కొనసాగిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు సిద్దిపేట జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మండల యాదగిరి, మిరుదొడ్డి మండల అధ్యక్షులు దార స్వామి, నాయకులు మిందే రమేష్, జీడిపల్లి రమేష్, కూతురు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు పాడి ఆవు మృతి



**కోహెడ డిసెంబర్.03 (ప్రజా జ్యోతి)** పాము కాటుతో.. పాడి ఆవు మృతి చెందిన ఘటన కోహెడ మండలంలో.. చోటుచేసుకుంది. బస్వాపూర్ (అరేపల్లి) గ్రామానికి చెందిన రైతు బానోతు సురేష్ కథనం మేరకు, రోజూలాగే.. తన పాడి ఆవును కొట్టంలో రాత్రి వేళ కట్టేసి వెళ్ళాడు. మంగళవారం తెల్లవారుజామున తిరిగి వచ్చేసరికి, ఆవు పడిపోయి ఉండడంతో.. సంబంధిత పశువులా వైద్యాధికారి సంప్రదించగా.. ఆవు పై పాము కాటును గుర్తించారు. అకస్మాత్తుగా పాడి ఆవు మృతి చెందడంతో, 80 వేల రూపాయల నష్టం జరిగిందని బాధిత రైతు కుటుంబ సభ్యులు కన్నీరవుతున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## కత్తి కార్తిక గౌడ్ ఆధ్వర్యంలోమా ఇంటి మహాలక్ష్మి కానుక

**రాయపోల్ డిసెంబర్ 3 ప్రజా జ్యోతి** దుబ్బాక నియోజకవర్గంలోని కత్తి కార్తీక గౌడ్ చేపట్టిన శ్రీమంతం కానుక కార్యక్రమంలో భాగంగా టీమ్ కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ మంగళవారం మిరుదొడ్డి మండలం అల్వాల్ గ్రామానికి చెందిన సార లాస్య గర్భిణి స్త్రీకి చీర సార్లతో న్యూట్రిషన్ కిట్ అందజేయడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు ఈ న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా ఉండాలని అలాగే తల్లికి ప్రసవ సమయంలో బలంగా ఉండాలని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉండాలని పండింటి బిడ్డ క్షేమంగా ప్రసవించాలని ఈ కార్యక్రమం ఒక గట్టి సంకల్పంతో చేపట్టడం జరిగిందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మీరుదొడ్డి మండల్ అధ్యక్షులు అంజిరెడ్డి,గ్రామ అధ్యక్షులు గుణ్ణమ్మగారి ప్రసాద్, గ్రామ యూత్ ఉపాధ్యక్షుడు నరేష్, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, గణేష్, కిరణ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలి

### – జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 03(ప్రజా జ్యోతి): ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేపడుతున్న పనుల్లో నాణ్యతగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను సంబంధిత అధికారులను ఆదేశించారు. వికారాబాద్ రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో నిర్మించిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రారంభం చేయనున్న క్రమంలో జిల్లా కలెక్టర్





మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ వార్డులు, ఆపరేషన్ థియేటర్, ఐసీయూ గదులను పరిశీలించి ఆసుపత్రి ఆవరణతో పాటు గదులన్నీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం అనంతగిరి గుట్టలో నిర్మించిన సమీకృత ఆయుష్ వైద్య శాలను పరిశీలించారు. వైద్యశాల ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణానికి అంచనాలను సమర్పించాలని టీఎస్ జిఎంఐడిసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణను ఆదేశించారు. కలెక్టర్ అకస్మిక తనిఖీలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రామ్ చందర్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్, డిఎంహెచ్ఓ వెంకటరమణ లు ఉన్నారు.

## పేద ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-ఏమి చేసారని ప్రజా పాలన విజయోత్సవాలు
-ప్రజలను మభ్య పెట్టేందుకే అభివృద్ధి జపం!
-బి ఆర్ ఎస్వీ పట్టణ అధ్యక్షుడు పట్లోళ్ళ సందీప్ రెడ్డి

తాండూర్ డిసెంబర్ 3 ప్రజా జ్యోతి :- అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామంటూ ప్రజలకు



ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకోవడంలో అర్థం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం కోల్పోయారాని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేస్తుందని విమర్శించారు. వంద రోజుల్లోపే 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పినా నాయకులు అమలు చేయకుండానే సంబరాలు చేసుకోవడంలో ఆంతర్యమేమిటిని ప్రశ్నించారు. మహిళలకు గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల రూ 2500 ఇస్తామని మోసం చేస్తూ కాలం వెళ్లదీస్తుంటున్నారు. అలాగే 5వందలకే గ్యాస్ సిలిండర్లని చెప్పి 900 కు పైగా ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి కొందరికే పరిమితం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేసేంతవరకు ప్రజలకు మద్దతుగా నిలుస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాల స్వీపర్ కు రూ.30 వేల వేతనం సొంతంగా అందచేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి): నందిగామ మండల పరిధిలోని వీర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వీపర్ గా పని చేస్తున్న



శ్రీనివాస్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సొంతంగా వేతనం అందచేసారు. గత సంవత్సరం నుండి ఎలాంటి జీతాలు ప్రభుత్వ సమకూరనందుకు తన సొంత డబ్బులను చెల్లించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నరసింహులు, ప్రభాకర్ రెడ్డి, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, మాజీ ఎంపీటీసీ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరామ్మ రాజ్యంలో మహిళా అభ్యున్నతికి పెద్దపీట..

మహిళా ఆర్థికభివృద్ధికి ఈ పథకం గొప్ప అవకాశం..
షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

నందిగామ, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి): ఆడబిడ్డల ఆర్థిక స్వావలంబన కోసం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం" ఇందిరా మహిళ శక్తి యూనిట్ లో బాగంగా"షాద్ నగర్ పట్టణం పటేల్ రోడ్డు లో ఏర్పాటు చేసిన అక్షయ ఫాన్సీ స్టోర్ అండ్ బ్యాగ్ షాప్ ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డక మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించిందని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు రూ. 500లకే వంట గ్యాస్, అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణలో దిగ్విజయంగా కొనసాగుతోంది. మహిళల మౌలిక వసతుల కల్పనలో ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆలూరు వద్ద జరిగిన ఘటన దురదృష్టకరం..

- ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే లు
- మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ప్రభుత్వం
- రైతు భీమా క్రింద 5 లక్షలు, ఎన్ హెచ్ఏఐ ద్వారా 2 లక్షల ఎక్స్ గ్రేషియా
- రేవంత్ రెడ్డి చొరవతో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు పనులు ప్రారంభం
- డిసిసి అద్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

పరిగి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి): ఆలూరు గేట్ వద్ద సోమవారం జరిగిన ప్రమాదం పై డిసిసి అద్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య, రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ ఛైర్మెన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి మ్యాన్నెగూడ లో మంగళవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిన్న చేవెళ్ళ మండలం ఆలూరు వద్ద జరిగిన ఆక్సిడెంట్ దురదృష్టకరమని, చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నమని తెలియజేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రైతు భీమా క్రింద 5 లక్షలు, ఎన్ హెచ్ఏఐ ద్వారా 2 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించామని ఇంకా ప్రభుత్వం నుండి సహాయం అందిస్తామని తెలిపారు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. కేంద్రం లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు ఆస్కార్ ఫెర్నాండెజ్ మంత్రి ఉన్నపుడు నేను వారికి విజ్ఞాపన పత్రం ఇవ్వగా వారు తక్షణం ఈ రోడ్డు ను మంజూరు గురించి ఆదేశాలు ఇవడం జరిగింది అని తెలిపారు. గత 10 యేండ్ల నుండి బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు పూర్తి



చేయాలని చొరవ తీసుకోలేదని అలాగే రోడ్డు కు ఇరువైపులా చెట్లు తీయవద్దని కోర్టులో( ఎన్జిటి) కేసులు వేసినప్పుడు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసు గురించి పట్టించుకోకుండా ఈ ప్రాంత అభివృద్ధి కాకూడదని కేసిఆర్ చొరవ తీసుకోలేదని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత వారు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం తరపున వాదించి కోర్టులో కేసులు ఎత్తి వేయించారని, వేరే ఎన్జిఒ వాళ్ళు మరిన్ని కేసులు వేసినప్పుడు మరో సారి కోర్టులో ప్రభుత్వం తరపున వాదించి కోర్టు అనుమతి నవంబర్ 28 నుండి పొందిన తర్వాత తక్షణం రోడ్డు పనులు ప్రారంభం చేయడం జరిగింది అని అన్నారు. గత నెల 28 నుండి మొయినాబాద్ మండలంలోని మృగవాని పార్క్ వద్ద, కనక మామిడి వద్ద, ముడిమ్యాల వద్ద వంపులు తోపాటు జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభం అయినవి అని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తో ప్రభుత్వం రోడ్డు పనులు త్వరత గతిన పూర్తి చేయాలని దృఢ సంకల్పంతో ఉంది అని తెలిపారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రులుగా పని చేసిన ఈ ప్రాంత నాయకులు రోడ్డును పూర్తి చేయకుండా ఇప్పుడు అనవసరంగా రేవంత్ రెడ్డి పై ఈ ప్రాంత ఎమ్మెల్యేల పై అబదప్పు నిందలు వేయడం తగదని హెచ్చరించారు. ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇప్పటికే 330 ఎకరాల భూములు రోడ్డు విస్తరణకు అవసరం ఉండి సంబంధిత రైతులకు భూ పరిహారం 135 కోట్లు చెల్లించడం జరిగింది అని తెలిపారు. ఒక్క కేసు పెండింగ్ ఉన్నపటికీ కొన్ని విస్తరణ పనులకు అనుమతి తీసుకొని పని చేస్తున్నామని మిగతా వాటిని ఛేదించి అన్ని కేసులు క్లియర్ చేసుకొని రోడ్డు పూర్తి చేస్తాం అని తెలియజేస్తూ ఈ ప్రాంతానికి సాగు నీరు లేకుండా చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు.



గత 10 యేండ్ల నుండి అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అభివృధి చేయలేదని వికారాబాద్ జిల్లాలో ఒక సంవత్సరంలోనే నేవీ రాడార్ పనులకు శంకుస్థాపన తోపాటు వికారాబాద్ కృష్ణ రైల్వే లైన్ కు సర్వే లాంటి పెద్ద పనులకు శ్రీకారం చేపట్టామని తెలిపారు.

ఇంకా ఈ ప్రాంతం అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ రోడ్డు పనులను రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తో పోయిన నెల 28 వ తేదీ నుండి ప్రారంభించడం జరిగిందని, అనవసరంగా ప్రభుత్వం పై నిందలు వేయకుండా మీరు ఏం చేశారో తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వం రోడ్డు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని పని చేస్తుందని, సత్వరముగా రోడ్డును పూర్తి చేస్తాంమని ఎన్ హెచ్ఏఐ అధికారుల తెలిపారు. తదనంతరం ఆలూరు గేట్ వద్ద ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. సమీపంలోని ప్రభుత్వం స్థలం కేటాయించి కూరగాయలు అమ్ముకునే విధంగా ఏర్పాటు చేస్తాం అని ఎమ్మెల్యే లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడా లేనివిధంగా వికలాంగులకు 2 వేల నుండి 4 వేలకు పెంచిన ఘనత కేసిఆర్ కే దక్కుతుంది

వికలాంగులకు మోటారు వాహనాలను అందించాం
కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగులకు అండగా నిలిచి దేశంలో ఎక్కడ లేని విధంగా రెండు వందల రూపాయల పెన్షన్ నాలుగు వేల రూపాయలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గంలోని కెపిహెచ్బి కాలని డివిజన్ లో వికలాంగుల దినోత్సవం సందర్భంగా మల్టిపర్పస్ ఫంక్షన్ హాలులో జిహెచ్ఎంసి వారి ఆధ్వర్యంలో వికలాంగులకు సైకిళ్లను, చేయూత పరికరాలను, వికలాంగుల గ్రూపులకు వడ్డీలేని 10 లక్షల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ వికలాంగులను గుర్తించి రెండు వందల పెన్షను నాలుగు వేలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది. నియోజక వర్గంలో వికలాంగులను దృష్టిలో పెట్టుకొని లక్ష రూపాయల విలువగల మోటారు వాహనాలను అందించామని గుర్తుచేశారు. జిహెచ్ఎంసి వారు అందించే త్రీ వీలర్ సైకిల్ వికలాంగులకు ఇబ్బందికరంగానే ఉంటాయని అధికారులు వీలైతే మోటార్ వాహనాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. వీలైతే రాబోయే సంవత్సరం మరికొంతమంది వికలాంగులకు మోటార్ సైకిల్ ను అందిస్తామని



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావు, మహేందర్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ నగర్ లో ఆగని అక్రమ నిర్మాణాలు..

- జీరో పర్మిషన్ తో సెల్లార్, ఐదు అంతస్తుల భవన నిర్మాణాలు.
- జిహెచ్ఎంసి నిబంధనలను తుంగలో తొక్కుతున్న అక్రమ నిర్మాణదారులు
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు
- బల్దియా ఆదాయానికి భారీ మొత్తంలో గండి
- ఈ అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేది ఎవరు...?

కూకట్ పల్లి, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి): కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తుంగలో తొక్కి అంతస్తుల మీద అంతస్తులు నిర్మిస్తూ అధికారులకు సవాల్ విసురుతున్నారు. కూకట్ పల్లి సర్కిల్ లోని టౌన్ప్లానింగ్ అధికారుల మౌనాన్ని ఆసరాగా చేసుకుని సాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు సైతం మిన్న కుండిపోవడం విస్మయం కలిగిస్తుంది. ప్రధానంగా కూకట్ పల్లి సర్కిల్, ప్రశాంత్ నగర్ పరిధిలో



అడుగడుగునా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇటీవల కాలంలో కొన్ని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతూ, వ్యాపార వాణిజ్య కేంద్రాలుగా మారుస్తున్నారు. ప్రధానంగా జీప్లస్ – 1 , జిప్లస్ –2 అనుమతులు తీసుకుని అదనపు అంతస్తుల తోపాటు పెంట్హౌస్లు, అనుమతులు లేకుండా సెల్లార్లు నిర్మిస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం శోచనీయం. మరోవైపు ఎలాంటి అనుమతులు లేకుండా సాగుతున్న నిర్మాణాల పట్ల అధికారులు ఉదాసీన వైఖరిని అవలంభిస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి .

**ప్రశాంత్ నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఆగని అక్రమ నిర్మాణాలు...**

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ప్రశాంత్ నగర్ ప్రాంతంలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చోటు చేసుకుంటున్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది . ఆయా ప్రాంతాల్లో అనుమతులకు మించి అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా అధికారులే వత్తాసు పలుకుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. ఇండస్ట్రియల్ జీరో పర్మిషన్ తో ఏకంగా ఆకాశానంటే ఐదు అంతస్తులు నిర్మిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో తావిస్తోంది. అధికారులు సంబంధిత నిర్మాణదారులతో కుమ్మక్కై ఫ్లోర్ కింత అని అమ్యమ్యాలు తీసుకొని అక్రమ నిర్మాణాలకు వత్తాసుపలుకుతున్నారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు.

**జేబులు నింపుకుంటున్న కిందిస్థాయి సిబ్బంది..**

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్లలో టౌన్ ప్లానింగ్ విభాగంలో అనధికారికంగా విధులు నిర్వహిస్తున్న కొంతమంది తమ జేబులు నిపంపు కోవడంలో సిద్ధహస్తులుగా మారారనే అరోపణలు వెలువెత్తుతున్నాయి. ఏకంగా టౌన్ ప్లానింగ్ అధికారులకే ఎగనామం పెడుతూ పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసింది. అంతస్తుకింత, పెంట్హౌసు, సెల్లార్ కి ఇంత అంటూ లెక్కలు కట్టి అందినకాడికి దండుకుంటున్నారని తెలుస్తోంది. ఆయా డివిజన్లలో అక్రమ నిర్మిణాలను ప్రోత్సహించే విధంగా వ్యవహరి స్తున్న అనధికార సిబ్బందిపై చర్యలు తీసుకోకపోగా వారికే ఇటీవల కాలంలో ప్రధాన బాధ్యతలను అప్పగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తుండడం కొసమెరుపు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి అక్రమాల కు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు .

## ఆరోగ్యంతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలి

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి , డిసెంబర్ 3 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం లో భాగంగా






మంగళవారం నిర్వహించిన %జ వీ జబజూ – 2ఖ% రన్ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ 2%ఖ% రన్ సంగారెడ్డి ఐబి నుండి అంబేద్కర్ స్టేడియం వరకు ఉత్సాహపూర్వకంగా సాగింది. ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, శారీరక , మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది.

ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రజలలో సామూహిక ఉత్తేజాన్ని కలిగించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఆరోగ్యంతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవడం ప్రస్తుత తరుణంలో అత్యంత అవసరం అని ఆయన తెలిపారు.యువతలో ఉత్తేజాన్ని పెంచే విధంగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలన్నారు., ప్రజల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ మనోజ్, సంగారెడ్డి ఆర్టీవో రవీందర్ రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి ఖాసీం బేగ్, తహసీల్దార్ దేవదాస్, టి జి ఈ జె ఏ సి చైర్మన్ ఏం డి జావీద్ ఆలీ, ఇతర అధికారులు, వివిధ యువజన సంఘాలు, విద్యార్థులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అమరుని త్యాగాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

షాద్ నగర్ లో తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంత్ చారికి ఘన నివాళులు

శ్రీకాంతాచారి త్యాగాన్ని గుర్తించని బీఆర్ఎస్

నందిగామ, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి): నెత్తురు చుక్క చిందకుండా, ప్రాణత్యాగం లేకుండా ఏ ప్రజా ఉద్యమమూ విజయం సాధించిన ఆనవాళు లేవని చరిత్ర చెబుతున్నదనీ, ఎందరో అమర వీరులు తమ రక్తాన్ని ధారపోస్తే తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందనీ తెలంగాణ కోసం ప్రాణ త్యాగాన్ని చేసిన కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. తొలి దశ ఉద్యమంలో 369 మంది ప్రాణాలు అర్పిస్తే, మలి దశ ఉద్యమంలో 1200



పైగా అమరులయ్యారని వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మనం అమరుల భుజాల మీద నిలబడి ప్రత్యేక తెలంగాణ శ్వాస పిలుస్తున్నాం అన్నారు. మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసుకున్న తొలి ఉద్యమకారుడు శ్రీకాంతాచారి అని కొనియాడారు. 3 డిసెంబర్ 2009 తెలంగాణ అంతటా విషాదఛాయలు, పాట మూగపోయింది, గజ్జె కునుకు తీసింది. భవిష్యత్తు తెలంగాణ యువ కిషోరం దివికేగి తెలంగాణ ఉద్యమానికి వెలుగు దారి చూపిండని ఎమ్మెల్యే కొనియాడారు. ఆ వీరుడిని గన్న తల్లిదండ్రుల దుఃఖాన్ని ఆపడం ఎవరి తరం కాలేదనీ శ్రీకాంతాచారి రగిలించిన ఉద్యమ జ్వాలతో తెలంగాణ సమాజం నిప్పు కణికలా మారిందనీ యావత్ తెలంగాణ ప్రజానీకం ఒక్కటై స్వరాష్ట్రాన్ని సాధించుకునేందుకు ప్రతిన పూనిందిన్నారు. నేడు శ్రీకాంతాచారి భౌతికంగా లేకున్నా ఆ అమరుని త్యాగాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదన్నారు. తెలంగాణ కోసం పసన్న త్యాగం చేసిన శ్రీకాంత్ ఆచారి కుటుంబానికి కెసిఆర్ ఆయన కుటుంబం చేసిన మంచి పని ఏమీ లేదని విమర్శించారు. గత పది ఏళ్లలో శ్రీకాంతచారి కుటుంబానికి అతని తల్లి శంకరమ్మకు కెసిఆర్ ఏ న్యాయం చేయలేకపోయారని గత పార్లమెంటు ఎన్నికల్లో శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాల పునాదులపై పాలించిన కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు మాత్రమే రాష్ట్రంలో బాగుపడాలని అమరవీరుల కుటుంబాలకు ఒరిగింది ఏమీలేదని ఎమ్మెల్యే తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ నేతలు రఘు, సర్వర్ పాషా, రఘు, చెంది తిరుపతి రెడ్డి, అగనూరు విశ్వం, బాలరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, మనపాటి ప్రదీప్ కుమార్, శ్రీను నాయక్, శుక్ర వర్ధన్ రెడ్డి, మురళీమోహన్ అప్పి, బబ్లు, బచ్చలి నరేష్, చిన్న, మన్నె రవి, గంగమోని సత్తయ్య, కటిక ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరణ

చొప్పదండి ,డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ వార్షికోత్సవ కరపత్రాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. ఈనెల 14 నుండి 16 వరకు మూడు



రోజులపాటు ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులందరూ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు .ఆధ్యాత్మిక చింతనతో మానసిక పరివర్తన కలుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు, ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి ,శ్రీ భాష్యం నవీన్ కుమార్ ,నిర్వాహకులు ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనందరెడ్డి, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్యాల లక్ష్మారెడ్డి, ట్రస్మా ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు తమ్మిడి కనకరాజు, కరస్పాండెంట్లు కునమల్ల దేవానంద్, కడారి రవికుమార్, నాగోతు వినోద్ కుమార్, నాగరాజు, కొండ గంగయ్య, కూర్మాచలం రత్నాకర్, ఒడ్నాల స్వప్న, మేడి శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరిసాగు మెలకువలపై రైతులకు శిక్షణ

చొప్పదండి ,డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. రైతులకు వరి పంట సాగు మెలకువలపై శిక్షణ ఇచ్చారు. ఎరువుల



యాజమాన్యం పద్ధతులను వివరించారు. పురుగు మందులు వాడడం పైన రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. వంశీకృష్ణ, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## గుమ్లాపూర్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చొప్పదండి ,డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి): ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మంగళవారం గుమ్లాపూర్ గ్రామంలో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి



పద్మాకర్ రెడ్డి, చొప్పదండి పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు , వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మాజీ జెడ్పీటీసీ దుంపల మోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలపూరి శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి, వెల్మ రఘుపతి రెడ్డి, మండల మల్లేశం, రాములు, లక్ష్మారెడ్డి, రాజయ్య, కనుకయ్య, సత్తయ్య, ఐలేందేర్, అనిల్, వెంకటేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలో చొప్పదండి విద్యార్థికి బహుమతి

చొప్పదండి, డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి): జిల్లా స్థాయి 52వ బాల వైజ్ఞానిక ప్రదర్శనలు కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో నవంబర్ 29 నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు మూడు రోజులు జరిగాయి. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో "ట్రాన్స్పోర్ట్ అండ్ కమ్యూనికేషన్" విభాగంలో చొప్పదండి బాలుర ఉ



న్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి ఏ. శ్రవణ్ కుమార్ ప్రదర్శించిన మోడల్ కు ద్వితీయ బహుమతి లభించింది. పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు టి. వీరేందర్ పర్యవేక్షణలో ఏ.శ్రావణ్ కుమార్ అనే విద్యార్థి సోలార్ పవర్ ను వినియోగించి వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలలో బ్యాటరీ రీప్లేసింగ్ కు సంబంధించిన మోడల్ ను తయారు చేశారు. విద్యార్థి ప్రదర్శించిన మోడల్ కు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థి శ్రావణ్ కుమార్ ను, గైడ్ టీచర్ వీరెందర్ ను అభినందించారు.

## భవిత కేంద్రంలో సేవలు ఉపయోగించుకోవాలి

చొప్పదండి ,డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి): భవిత కేంద్రంలో సేవలను దివ్యాంగ విద్యార్థులు ఉపయోగించుకోవాలని మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ అన్నారు. డిసెంబర్ 4వ తేదీ



అంతర్జాతీయ దివ్యాంగుల రోజు సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రతి వారంలో ఒకరోజు స్పీచ్ తెరపి, ఫిజియోథెరపీ వైద్యులు సేవలందిస్తున్నారని, ఉపయోగించుకోవాలని కోరారు. భవిత కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఒక వృత్తిగా కాకుండా దివ్యాంగులకు సేవ చేస్తున్నట్టుగా భావిస్తూ కేంద్రాన్ని నిర్వహిస్తున్నందుకు అభినందించారు. ప్రతి దివ్యాంగుడు సదరం సర్టిఫికెట్లు తీసుకోవాలని ఉపకార వేతనాలు మాత్రమే కాకుండా ప్రభుత్వం ఇచ్చే అన్ని సదుపాయాలు అందుతాయని అన్నారు. ఉద్యోగాలు, ఉన్నత తరగతుల ప్రవేశాలకు రిజర్వేషన్ కూడా ఉంటుందని తెలియజేశారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ మానవ సేవ మాధవ సేవ అని దివ్యాంగులకు సేవలందిస్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాస్ పద్మలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పిడి కృష్ణ సి ఆర్ పి శ్రీనివాస్ సురేందర్ రమేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగులను ప్రోత్సహించండి

రామగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి) : దివ్యాంగులను ఔత్సాసిక రంగాల్లో ప్రోత్సహించాలనీ మండల



విద్యాధికారి ఏ. కొమురయ్య విజ్ఞప్తి చేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రత్నాపూర్ లోని రామగిరి మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం తల్లిదండ్రులకు ఆహహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఏ.కొమురయ్య మాట్లాడుతూ దివ్యాంగుల తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. దివ్యాంగులను పోత్సహించినట్లైతే అనేక రంగాలలో రానించగలుగుతారన్నారు. వారిని నిరుత్సాహపరచకుండా వారిలో ప్రతిభను వెలికితియాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల కల్వచర్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తూము శోభన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వము ద్వారా అందుతున్నటువంటి ఉపకరణాలు చెవి యంత్రాలు బ్యాటరీ సైకిళ్లు తదితర ఉపకరణాలు, అలాగా ప్రభుత్వం ఇచ్చే అలవెన్సుల గురించి వివరించారు. అలాగే దివ్యాంగత్వం అనేది ఒక అవరోధం కాదు దాన్ని అధిగమించవచ్చని ప్రపంచ మేధావులైన స్టీఫెన్ హాకింగ్, థామస్ లియో ఎడిసన్, హెడెన్ కిల్లర్ లాంటి ప్రముఖుల జీవితాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. వివిధరకాల సలహాలు, సూచనలను అందజేశారు. ఈ కార్యమంలో రత్నాపూర్ యుపిఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బుర్రి శ్యామ్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయలతో చూస్తూ వారిని కూడా అన్నిరంగాలలో ముందుండెలా తీర్చవచ్చునని అన్నారు. తదనంతరము దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.కో ఆర్డినేటర్ ఈ.రజిత,ఐ.ఈ. ఆర్.పి బి.రజిత, సీ.ఆర్.పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన తో రాష్ట్రం స్వర్ణమయం అవుతుంది

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు

సుల్తానాబాద్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి) ప్రజా పాలన తో రాష్ట్రం స్వర్ణమయంగా మారుతోందని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ప్రజా పాలన




విజయోత్సవ ర్యాలీని ప్రారంభించి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలనను కొనసాగిస్తున్నారని బడుగు బలహీన వర్గాల తో పాటు ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ 6 గారంటీలను అమలు పరచడంతో పాటు రాష్ట్రాన్ని స్వర్ణ మయం చేసేందుకు హైడ్రాయిలు సైతం ప్రవేశపెట్టి రైతులకు రైతు భరోసా తో పాటు బోనస్ 500 రూపాయలను అందించి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని పేర్కొన్నారు.

అలాగే రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది వేల ఉద్యోగాలను సైతం అందించి నిరుద్యోగ సమస్యను తొలగించేందుకు కృషి చేస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ వేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ.చింతకుంట విజయ రమణారావు సహకారంతో పట్టణాన్ని సుందరీకారంగా తీర్చిదిద్దేందుకు అధునాతన రోడ్లతో పాటు మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పరిచే దిశగా ప్రయాణించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ర్యాలీ పోలీస్ స్టేషన్ సమీపంలో నుండి నెహ్రూ విగ్రహం మీదుగా తెలంగాణ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు ఈ నెల 8 వరకు ప్రజా పాలనలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మున్సిపల్ మేనేజర్ అలీమొద్దీన్ , వార్డు ఆఫీసర్లు ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కనీస వేతన చట్టం అమలుకు కృషి

### పట్టభద్రులకు భాసటగా ఉంటా.. గ్రంధాలయాలను బలోపేతం చేస్తా..

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో,డిసెంబర్ 03, (ప్రజాజ్యోతి) రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ శాలరీ, కనీస వేతన చట్టం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.మంగళవారం జగిత్యాల జిల్లా లోని అన్నారు.ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు స్కాలర్షిప్ బకాయిలు రాక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని.. వారికీ పెండింగ్ బకాయిలు ప్రభుత్వం నుండి ఇప్పించెందుకు కృషి చేస్తానాని అన్నారు.కేజీబీవి లలో పని చేస్తున్న కాంట్రాక్టు టీచర్లకు తమకు ఉద్యోగ భద్రత లేదని, వారు వాపోతున్నారని, వారికీ %మీూ%





సారంగాపూర్, భీర్ పూర్ మండలాల్లో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలుపాలని కొరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవల అమలుతో పాటు, హెల్త్ కార్డులుజారికి కృషి చేస్తానని అమలు తో పాటు టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.విద్య రంగం నుండి వచ్చిన తనకు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ట భద్రుల సమస్యల పై పూర్తిగా అవగాహనా ఉందని వారి సమస్యల పరిష్కారం కోసం చిత్త శుద్ధి తో పని చేస్తానని హామీ ఇచ్చారు.రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని వేడుకొన్నారు. ఓటు నమోదు కు డిసెంబర్ 09వరకు ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని ప్రతి ఒక్క పట్ట బద్రుడు ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఏబిసిడి వర్గీకరణ జరగకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం...

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు..

### ముదిమాణిక్యం గ్రామ శాఖ అధ్యక్షుడిగా జేరిపోతుల రమేష్ ఎన్నిక

చిగురుమామిడి డిసెంబర్ 03(ప్రజాజ్యోతి)



ఏబిసిడి వర్గీకరణ జరగకుంటే ఉద్యమాన్ని మరింత వృద్ధుతం చేస్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశానికి దొబ్బల బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా జేరిపోతుల రమేష్ ను, ఉపాధ్యక్షులుగా బోయిని సంతోష్ తోపాటు పూర్తి స్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కాత మల్లయ్య,మండల ఉపాధ్యక్షులు బోయిని శ్రీనివాస్,బోయిని లక్ష్మణ్,జేరిపోతుల వెంకటస్వామి,కట్ల సుధాకర్,సదానందం,సురేష్, కుమార్,పోచయ్య,బాలయ్య, రాజయ్య,సంపత్, కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పండ్లు పంపిణీ చేసిన జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్

సుల్తానాబాద్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి) వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండల న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని మానసిక వికలాంగుల పునరవాస




కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ న్యాయవాదులతో కలిసి వికలాంగులకు పండ్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## సెపక్ తక్రా పోటీలలో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థి..

సుల్తానాబాద్, డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి ) : రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలలో సత్తా చాటిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి.డిసెంబర్1,2 తేదీలలో కామారెడ్డి జిల్లాలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన




14 సంవత్సరాల బాలుర సెపక్ తక్రా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎం. కళ్యాణ్ గుణాకర్ ఆరవ తరగతి విద్యార్థి. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థికి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో రెండో బహుమతి సాధించడం అభినందనీయమని, విద్యార్థులు మా పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో ప్రత్యేక శిక్షణ తీసుకొని రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, పాల్గొన్నారు.

## హాకీ విజేతలకు అభినందన

చొప్పదండి, డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి): రాష్ట్రస్థాయి జూనియర్స్ హాకీ పోటీలో విజయ సాధించిన ఆర్నకొండ జడ్పిహెచ్ఎస్ విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ దీక్షితుల శ్రీనివాస్ అభినందించారు. హుజు రాబాద్ లో జరిగిన



రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్ జట్టు ప్రథమ స్థానం పొంది బంగారు పతకాలు సాధించింది. జిల్లా జట్టులో పాల్గొన్న పాఠశాల విద్యార్థినులు వడ్లూరి హారిక, ఏనుగుల రజిత లను అభినందించారు. హాకీ గ్రౌండ్ లేకపోయినా ఉన్న గ్రౌండ్ లోనే విద్యార్థులకు హాకీ నైపుణ్యం నేర్పిన వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ ను కూడా అభినందించారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

రామగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి) : ఇటీవల అనారోగ్యంతో మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన ఎస్.కే.గౌస్ పాషా కుటుంబాన్ని ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు.



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఎస్.కే.గౌస్ పాషా కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యం అందజేసినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనం.రామచంద్ర రావు, బిసి సెల్ మండల అధ్యక్షుడు బండారి.సానందం, గ్రామ శాఖ అధ్యక్షుడు తొగరి.చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ తొట్ల.మదనయ్య, నాయకులు పొట్ల.శ్రీనివాస్, గొర్రె.నరేష్ యాదవ్, యూత్ అధ్యక్షులు అడ్డూరి.శ్రీకాంత్, గిరావేన.రాములు యాదవ్, అడ్డూరి.ప్రవీణ్, తాండ్ర.ప్రవీణ్, రామిల్ల.రాజేందర్, పులి.సాయి, గాజు.రఘుపతి, ఈర్ల.పవన్, అక్కపాక.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలు

### నివాళులు అర్పించిన రాజ్ కుమార్

చిగురు మామిడి డిసెంబర్ 03(ప్రజాజ్యోతి) తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద విశ్వ బ్రాహ్మణ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు సంఘం మండల అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నీరుగారి పోతున్న సమయాన స్వరాష్ట్ర సాధన కొరకై మండే అగ్ని కనికై జై తెలంగాణ అంటూ నినాదిస్తూ యావత్ తెలంగాణను నిద్రలేపి అందరిలో పోరాట స్ఫూర్తిని నింపిన శ్రీకాంత్ చారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలని, వర్ధంతి మరియు జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా



నిర్వహించాలని, ప్రతి మండల కేంద్రంలో శ్రీకాంత్ చారి విగ్రహ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ తోపాటు ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, ఉపాధ్యక్షుడు అనుమోజు బాలకృష్ణమాచారి, కార్యదర్శి కందుకూరి శ్రీనివాసచారి, చిగురుమామిడి గ్రామ అధ్యక్షుడు పోలోజు సదాచారి, విశ్వబ్రాహ్మణ నాయకులు అనుమోజు చిరంజీవి, వడ్లూరి నరేష్, చొప్పదండి అభిషేక్, పోలోజు కుమారస్వామి, చొప్పదండి శ్రీనివాస్ బహుజన నాయకులు కుతాడి కొమురయ్య, పెనుకుల తిరుపతి, నిలిగొండ కిషన్, గందె రాములు, కాశవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకి శ్రీకారం చుట్టిన: మంత్రి పొంగులేటి

### 3.5 కోట్ల తొ సిసి రోడ్ల నిర్మాణాలు

జూలూరుపాడు/డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి) : మండలంలో మూడు కోట్ల 60 లక్షల రూపాయల విలువగల సిసి రోడ్లను బీటీ రోడ్డును మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ఇందిరామరాజ్యం పనిచేస్తుందని ఒక్కొపక్క సంక్షేమం మరో పక్క అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇందిరామరాజ్యంలో సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు వరి ధాన్యం ఇంత పండలేదని. తెలంగాణ రాష్ట్రం అయిన తర్వాత వరి ధాన్యాన్ని రైతులు అధికంగా పండిస్తున్నారని పండించిన పంటకు రైతుల నుంచి నేరుగా సహకార సంఘాల ద్వారా ఎక్కువ రేటుకు కొనుగోలు చేస్తూ బోనస్ 500 రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుడుతున్నారని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పి.ఓ.రాహుల్, వెంకట్రెడ్డి , కాంగ్రెస్ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లచ్చు నాయక్. కొదుమూరి కోటేశ్వరరావు, దుద్దుకూరు మధు, లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ ను సందర్శించిన మంత్రి పొంగులేటి

జూలూరుపాడు/డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని పడమటి నరసాపురంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ



పాఠశాలలో పిల్లలకు భోజనం పెడుతున్న తీరును మంత్రి పొంగులేటి, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వడ్డించటానికి సిద్ధంగా ఉన్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. అధికారులతో మాట్లాడి భోజనం తయారీ విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అయితే స్థానికంగా ఉండాలని కొందరి అధికారులను మందలించారు. వారంలో ఒకసారి హాస్టళ్లను సందర్శించాలని ఆదేశించారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

ఇల్లందు/ డిసెంబర్ 3( ప్రజాజ్యోతి) : సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెకె కాలనీ వద్ద గల బ్లాక్ డైమోండ్ స్టేడియంలో దివ్యాంగులకు క్రీడా పోటీలను ఏరియా జిఎం వీసం




కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ దివ్యాంగులను ప్రతి ఒక్కరు ఆదరించాలని వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తూ ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. అవయవాలు లేక పోయిన ఆలోచనలో ఎవరికి తీసిపోమని నిరూపించారని, ఈ సంవత్సరం 'అంగవైకల్యాన్ని అధిగమించి అందరితో సాగిపో' అనే నినాదంతో సాగిపోవాలన్నారు. సింగరేణి కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం దివ్యాంగులకు పోటీలను నిర్వహించి వారిలో మానసిక ధైర్యాన్ని నింపడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం బొల్లం వెంకటేశ్వర్లు, డిజిఎం (పర్సనల్) జివి. మోహన్ రావు, సింగరేణి పాఠశాల ఉ పాధ్యాయులు, ఎన్విఆర్డి ప్రెసిడెంట్ ప్రవీణ్, సెక్రటరీ సిహెచ్ రాజేందర్, ఉ ద్యోగులు పాల్గొన్నారు.

## మధిర లో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

మధిర రెడ్డి గార్డెన్స్ లో ప్రజా పాలన విజయోత్సవాలు – 2024 సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్య నారాయణ హాజరై మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవ గురించి, ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లోమధిర మున్సిపల్ చైర్మన్ మొండితోక లత , కమిషనర్ సంపత్ కుమార్ , మధిర తహసీల్దార్ రాంబాబు , ఖమ్మం డీ పీ ఆర్ ఓ ఖాసిం, కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, సూరంశెట్టి కిషోర్, మిరియాల వెంకటరమణ గుప్తా, మొండితోక సుధాకర్, చావా వేణు, దారా బాలరాజు, చెరుకూరు నాగార్జున, తలుపులు వెంకటేశ్వర్లు, యెన్నం కోటేశ్వరరావు, మునుగోటి వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, ఆదిమూలం శ్రీనివాసరావు, పుతుంబాక శ్రీక్రిష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# తక్కువ టైంలో ఎక్కువ నిధులు తెచ్చా: ఎమ్మెల్యే జారే

### ఎమ్మెల్యేగా ఏడాది ప్రయాణం సంతృప్తినిచ్చింది

### అశ్వరావుపేట నియోజకవర్గంలో 38 కోట్లతో అభివృద్ధి పనులు

### ఐ టి డి ఏ నిధులు 31 కోట్లతో త్వరలో బీటీ రోడ్ల నిర్మాణం

చంద్రుగొండ/డిసెంబర్3( ప్రజా జ్యోతి): శాసనసభ్యుడిగా సంవత్సర ప్రయాణం తనకు సంతృప్తినిచ్చిందని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ





తెలిపారు. మంగళవారం చంద్రుగొండ మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం తోపాటు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో శాసనసభ్యులు ఎమ్మెల్యే పాల్గొని చంద్రుగొండ మండలాన్ని చుట్టి వచ్చారు. పంచాయతీ కార్యాలయంలో 32 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అశ్వరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తాను రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిన ప్రతి పనిని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో ఐటీడీఏ ద్వారా 31 కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా బీటీ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. నియోజకవర్గంలో 100 అంగన్వాడీ కేంద్రాలను కేరళ తరహాలో తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలిపారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో దళితవాడ లలో 96% పాటు సిసి రోడ్లు నిర్మాణం చేశామని, నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 6 కోట్ల 74 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను, ఒకకూటి 58 లక్షల 45 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ,అత్యవసర పరిస్థితుల్లో మంజూరు చేసే ఎల్వోసీలు 80 లక్షల 75 వేల రూపాయలు సంక్షేమ నిధుల నుంచి మంజూరు చేసిన ఘనత అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఏడాది ప్రయాణంలో తనకు సంతృప్తినిచ్చిందన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఆ దిశగా పనులు ప్రారంభించామని తెలిపారు. అశ్వరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా 17678 మంది రైతులకు రుణమాఫీ సుమారు 3000 కోట్ల రూపాయలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గ్రామములో రెండు మూడు ఎల్ఈడి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శాసనసభ్యునిగా తక్కువ సమయంలో ఎక్కువ నిధులు తీసుకువచ్చి మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేయటం దానికి అధికారులు నాయకులు ప్రజలు సహకరించారని వారందరికీ ఈ సందర్భంగా అభినందించారు. చంద్రుగొండ మండలంలో తన ఎన్నికల ప్రయాణం ఇక్కడి నుంచి ప్రచారం, పల్లెనిద్ర తో ప్రారంభించానని ఇక్కడ ప్రజలతో తనకు ప్రత్యేక అవినాభావ సంబంధం ఉందని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు ఒక కోటి 13 లక్షలు లక్షల రూపాయల కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, 25 లక్షల 91 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎల్ వో సి మండలానికి 17 లక్షల రూపాయలు పంపిణీ చేశామన్నారు. తొలుత మద్దుకూరు ,దామరచర్ల, అయ్యన్నపాలెం, చంద్రుగొండ, మంగయ్య బంజర, బెండలపాడు, పోకల గూడెం తదితర గ్రామాలలో పలు అభివృద్ధి పనులలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ సంధ్యారాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవిందరెడ్డి , జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యానాయక్ , నల్లమోతు వెంకటరమణ, తుమ్మలపల్లి సురేష్, బిక్షమయ్య, బొర్రా సురేష్, ఉప్పతల ఏడుకొండలు, కేశ బోయిన నరసింహారావు, బుంగ శ్రీను, ఇస్లావత్ రుక్మిణి, బడుగు కృష్ణవేణి, చాపల మడుగు రాములు, ఆలకుంట రాందాస్, సయ్యద్ అన్వర్, మెకానిక్ చారి, వేముల కోటి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ

ఇల్లందు/ డిసెంబర్ 3( ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రేసింగ్ ఆఫ్ తెలంగాణగా సంవత్సర కాలంలోనే నిలబెట్టినందున ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించేందుకు ప్రభుత్వం దిశా నిర్దేశం చేయడం జరిగింది. అందులో భాగంగా






మంగళవారం ఇల్లందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీని ఎమ్మెల్యే కోరం కనకయ్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్లు, హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధగా ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వంటల ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సర కాలం కావస్తున్నందున రాష్ట్రమంతట పండుగలాగా నిర్వహించేందుకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేస్తున్నామని స్పష్టం చేశారు. అతి త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు కసరత్తులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా మన పట్టణాన్ని మనమందరం పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు అతి త్వరలో ఏరియల్స్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకు షావలి, డిఈ మురళి, విజయోత్సవాల ఇంచార్జ్ సౌజన్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూర్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, కటకం పద్మావతి, కొక్కు నాగేశ్వరరావు, సయ్యద్ ఆజామ్, గిన్నారపు రజిత, అంకెపాక నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, బోళ్ల సూర్యం, గోచికొండ శ్రీదేవి, స్వరూప, ఏఓ శ్రీనివాస్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, అధికారులు, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యేసు ప్రభు అందరికీ ఆదర్శప్రాయుడు... డాక్టర్ మట్టా.

సత్తుపల్లి డిసెంబర్3 ప్రజా జ్యోతి. ఏసుప్రభు సేవలు కొని యాడదగినవి, అందరికీ ఆదర్శప్రాయుడని,కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని రామ గోవిందపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలకు,ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా క్రైస్తవ భక్తులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు ఆయన పాల్గొన్నారు. క్రైస్తవులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గతంలో సెమీ క్రిస్మస్ వేడుకలకు మేము వచ్చినప్పుడు క్రైస్తవులంతా మమ్ములను ఆశీర్వదించి, గెలిపించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేశారని వారందరికి నా కృతజ్ఞతలు అని తెలియజేశారు. సమాజంలో మనం మంచి చేస్తే మనకు మంచే జరుగుతుంది,జీసస్ కూడా అదే బోధించాడని,అందుకనే ప్రపంచంలో అత్యధిక జనం ఏసుప్రభుని ఆరాధిస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న వాళ్ళకి కచ్చితంగా సహాయం చేస్తే, మనకు కూడా దేవుడు అంతకంతగా సహాయకారిగా ఉంటాడని అన్నారు. అనంతరం కేక్ కటింగ్ చేసి పాస్టర్లకు పంపిణీ చేసి,సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్



బాబు,మట్టా చెన్నారావు,గద్ర విజయసారథి రెడ్డి,దీపక్, మానుకోట ప్రసాద్,రఫీ, యూనిస్,కోలగట్ల చెన్నారావు,అలవాల కరుణాకర్,పాస్టర్లు క్రైస్తవులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

### క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ .. మిఠాయిలు పంపిణీ

సత్తుపల్లి డిసెంబర్3 ప్రజా జ్యోతి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, ఈరోజుకి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా స్థానిక క్యాంప్ కార్యాలయంలో,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం కేక్ కటింగ్ చేసి,మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టడం, మంత్రులు బట్టి,తుమ్మల, పొంగులేటి అండదండలతో రాష్ట్రాన్ని ఆదర్శవంతమైన పాలనలో నడిపించడం, తెలంగాణ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ప్రజలకు మాటిచ్చిన ప్రకారం హామీలు నెరవేర్చటం,అభివృద్ధి కి తోడ్పడటం,ఏదైనా కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని అందరికీ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల వైస్ చైర్పర్సన్ తోట సుజలరాణి గణేష్, బీసీ సంఘ నాయకులు నారాయణపు శ్రీనివాసరావు, దొడ్డ శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, అప్పారావు ఉడుతనేని, గాదె చెన్నకేశవరావు, కృష్ణారెడ్డి,కమల్ భాష, రఫీ, గోలి శ్రీనివాస్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, పింగిలి సామెల్, కందిమల్ల కృష్ణారావు,జుపటి పాపారావు, గఫార్,నాగుల మీర్, మందపాటి పద్మజ్యోతి,కుమారి సరోజిని,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, గద్ర విజయ సారథి రెడ్డి, వంగరి రాకేష్, యూనిస్, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, దీపక్,అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



## నాడు..నేడు సిపిఐ అడ్డా మడుపల్లి

### సేవలందించే పార్టీలకే ప్రజాదరణ

### సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు

### 5న అమరజీవి కామ్రేడ్ ఊట్ల సాంబయ్య వర్ధంతి

ప్రజా జ్యోతి మధిర



: అమరజీవి కామ్రేడ్ ఊట్ల సాంబయ్య నాటి నుంచి నేటివరకు మడుపల్లి ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, వారి ఆశలు,ఆకాంక్షలు అనుగుణంగా సిపిఐ ప్రజా సేవకు అంకితమైందని సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అన్నారు.ప్రజాక్షేత్రంలో ఉంటూ వారికి సేవలందించిన పార్టీలని ప్రజలు ఆదరిస్తారని, ఓట్లకోసం,సీట్లకోసం పాకులాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ కాదన్నారు.మంగళవారం పత్రికలకు ఇచ్చిన ప్రకటన ఆయన మాట్లాడుతూ,ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజలకు సేవ చేయటం కారణంగానే సిపిఐ పార్టీకి వందేళ్ల చరిత్రని ఆయన అన్నారు.ఈనెల 5న మడుపల్లి మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ ఊట్ల సాంబయ్య 11వ వర్ధంతి వేడుకలు మడుపల్లి గ్రామంలో జరుగుతాయని పేర్కొన్నారు.సాంబయ్య వర్ధంతి వేడుకలు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మందడపు రాణి, బెజవాడ రవిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పార్టీ శ్రేణులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## జీవన సాఫల్య పురస్కారం

ప్రజా జ్యోతి మధిర

ఒక వై పు వృత్తి ధర్మన్ని పాటి స్తూ మరో వై పు వివిధ సామాజిక సేవలు చేస్తూ ప్రధాన ము గా హెచ్ఐవి /ఎయిడ్స్ను తన ద ఐ నా శైలి లో అవగాహన, బాధితుల కూ సహాయం చేపించట అభినందననియం అని పీహెచ్ సి దెందుకు రు వైద్య లు డా పృథ్వి రాజ్ నాయక్. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసెర్ వల్ల ముడి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలం



పరిధి లో పీహెచ్ సి దెందుకు రు లో నెల నెల నిర్వహించే ఆశ కార్య కర్తల వర్క్ రివ్యూ సమావేశం లో ఇటీవల మధిర టౌన్ లో పీ. వి. ఆర్ మరియు యెస్, పీవీర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో లో వివిధ సామజిక సేవకు లు తో పాటు ప్రముఖ సామాజిక సేవకుడు (మధిర ఆశ మిత్ర )ఆరోగ్య పరి వేక్ష కుడు లంకా కొండ య్య కూ జీవన సా ఫల్య పురస్కామ్ అందుకున్న సందర్భంగా పీహెచ్ సి వైద్య అధికారి, వివిధ క్యాడర్ ఆరోగ్య సిబ్బంది కొండ య్య ను దుస్సాలువ లు పుష్ప గుచ్ఛా లు బొకే లు తో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్ ర్, డాక్టర్ మాట్లాడు తూ కొండ య్య సేవాలు ఆరోగ్య శాఖ లో గాని సామాజిక సేవా లో గాని ప్రజల్లో కీ చొచ్చు కూ పోయి ప్రజలు కూ ఆరోగ్య సేవలు తో పాటు పేద రోగులకు తన వంతు గా దాతలు ద్వారా సహాయం చేపించటం అభినందనియం అని అన్నారు.ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ లు గోవింద్, సుబ్బలక్ష్మి, సరోజినీ, టీఎన్జీవో మధిర మండలం ప్రసిడెంట్ గుర్రం శ్రీనివాస్ వైస్ ప్రసిడెంట్ సుబ్బలక్ష్మి టీఎన్జీవో సభ్యులు టీ శ్రీనివాస్,టి ఎన్ ఓ తరుపున కొండ య్య కూ సన్మానం చేసి నారు )ఆశ ఫెసిలిటెటర్ వి విజయకుమారి. పీహెచ్ సి నరషింగ్ ఆఫీస్ ర్, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్ ఫార్మసిస్ట్, ఆశ కార్యకర్తలు పాల్గొని కొండయ్య కూ అభినందనలు తెలిపినారు.

